
ఆంధ్రజ్యోతి

www.andhrajyothy.com



నిజామాబాద్

20 శుక్రవారం 4 ఆగస్టు 2017

పీఎంతో ఎంపీ, ఎమ్మెల్యేలు

20



- జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేత
- బోర్డు ఆవశ్యకతపై వివరించిన ఎంపీ, ఎమ్మెల్యేలు
- ప్రధాని సానుకూలంగా స్పందించినట్టు వెల్లడి

మన టీవీకి మంగళం!

- చతుర్విధ ప్రక్రియతో పక్కకు
- గందరగోళంలో విద్యార్థులు
- ఇది సరైన సమయం కాదంటున్న ఉపాధ్యాయులు
- పలుచోట్ల పాఠశాలల్లో కనీస వసతులు, విద్యుత్ సరఫరా లేక నిలిచిపోతున్న ప్రసారాలు
- ప్రభుత్వ నిర్ణయంపైనే మన టీవీ భవితవ్యం

7



జిల్లాలో మన టీవీ ప్రసారాలు అటకెక్కాయి. ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గణిత, భౌతిక, జీవ, సాంఘిక శాస్త్రాలలో విషయాలను వివరించేందుకు ప్రభుత్వం మన టీవీ కార్యక్రమాలను రూపొందించింది. కానీ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన చతుర్విధ ప్రక్రియతో ప్రభుత్వ పాఠశాలల్లో మన టీవీ ప్రసారాలకు మంగళం పాడినట్లుగా తెలుస్తోంది. జిల్లాలో 284 ఉన్నత పాఠశాలలు ఉండగా.. ప్రస్తుతం 198 ఉన్నత పాఠశాలల్లో మనటీవీ ప్రసారాలు జరుగుతున్నాయి. కొన్ని పాఠశాలల్లో కనీస వసతులు, కరెంటు సౌకర్యం లేక మన టీవీ ప్రసారాలు సక్రమంగా జరగడం లేదు. మనటీవీ షెడ్యూల్, చతుర్విధ ప్రక్రియ షెడ్యూల్ విద్యార్థులకు ఒకేసారి నిర్వహించడం కష్టతరం అనే భావనతోనే తాత్కాలికంగా మన టీవీ ప్రసారాలకు బ్రేక్ వేసినట్లుగా సమాచారం.

హోటళ్లు.. అపరిశుభ్రతకు నకళ్లు!

- అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్న హోటళ్లు
- శుచి శుభ్రతను మరుస్తున్న నిర్వాహకులు
- అపరిశుభ్రత మధ్యే ఆరగించేస్తున్న భోజన ప్రియులు
- ప్రజారోగ్యంపై మున్సిపల్ యంత్రాంగానికి పట్టింపు కరువు
- రోగాలబారిన పడుతున్న జనం

ప్రస్తుత తరుణంలో నగరాలు, పట్టణాలు, మండల కేంద్రాలనే తేడా లేకుండా హోటళ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అయితే, ధనార్జనే ధ్యేయంగా నిర్వాహకులు ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేస్తున్నారు. శుచి, శుభ్రతను మరిచి అపరిశుభ్రత మధ్యే టిఫిన్లు, ఇతర పదార్థాలను విక్రయిస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో వినియోగదారులు సైతం లాగించేస్తున్నారు. ఫలితంగా రోగాలను 'కొని'తెచ్చుకుంటున్నారు. మున్సిపల్ యంత్రాంగం పట్టించుకోకపోవడంతోనే పరిస్థితి ఇలా తయారవుతోందనే ఆరోపణలున్నాయి.



(- బోధన్ టౌన్) *...వివరాలు 7వ పేజీలో*

జిల్లా ఆసుపత్రి ఆవరణలో.. ఆటోలో గర్భిణి ప్రసవం!

- స్కానింగ్ కోసం బయటకు పంపిన జిల్లా ఆసుపత్రి గైనకాలజీ వైద్యులు
- స్కానింగ్ చేయించుకొని వస్తుండగా గర్భిణికి పురిటి నొప్పులు
- ఆటోలోనే ప్రసవించిన వైనం
- జిల్లా ఆసుపత్రి స్కానింగ్ సెంటర్‌లో అందుబాటులో లేని రేడియాలజిస్టులు

వివరాలు 9లో





అధికారులు అలర్ట్!

- ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన షెడ్యూల్ ఖరారుతో జిల్లా అధికారుల్లో మొదలైన కదలిక
- కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రధానమైన పథకాలపై సమీక్ష
- సీఎం వచ్చేలోపు పూర్తి చేయాలని ఆదేశాలు

7లో

తన ఛాంబర్‌లో అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ యోగితా రాణా

ఇంటర్వ్యూ INTERVIEW

ప్రభుత్వ ఇంటర్ కళాశాలలకు పెరుగుతున్న ఆదరణ

● దాసరి ఒడ్డెన్న, డీఐఈవో



జిల్లాలో ప్రభుత్వ ఇంటర్ కళాశాలలకు ఆదరణ పెరుగుతోందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దాసరి ఒడ్డెన్న తెలిపారు. గత విద్యాసంవత్సరం కంటే ఈ విద్యాసంవత్సరం 23 శాతం విద్యార్థుల సంఖ్య పెరగడమే అందుకు నిదర్శనమని ఆయన 'ఆంధ్ర జ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఇంటర్మీడియట్ కళాశాలలు ఎన్ని ఉన్నాయి?

డీఐఈవో: జిల్లాలో 15 ప్రభుత్వ, 2 ఎయిడెడ్, 53 ప్రైవేటు జూనియర్ కళాశాలలున్నాయి.

ఆంధ్రజ్యోతి: ఇంటర్‌లో ప్రవేశానికి ఇంకా ఎన్ని రోజుల వరకు అవకాశం ఉంది?

డీఐఈవో: ఈ విద్యాసంవత్సరానికి ఆగస్టు పదో తేదీ లోగా విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందే అవకాశం ఉంది.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ప్రభుత్వ కళాశాలల్లో ఎన్ని అడ్మిషన్లు అయ్యాయి?

డీఐఈవో: 2017-18 విద్యాసంవత్సరానికి 15 ప్రభుత్వ, 2 ఎయిడెడ్ కళాశాలల్లో 4,700 మంది ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ పొందారు. గతేడాది 3,450 మంది విద్యార్థులు చేరగా, 23 శాతం ఈ ఏడాది అడ్మిషన్లు పెరిగాయి.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ కళాశాలల్లో ఎలాంటి మౌలిక వసతులు కల్పిస్తున్నారు?

డీఐఈవో: జిల్లాలో అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు పక్కా భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఇప్పటికే అన్ని కళాశాలలకు ఆట పరికరాలు, ల్యాబ్ మెటీరియల్స్ చేరుకున్నాయి. కళాశాలల్లో చేరగానే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందజేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎప్పటినుంచి అమలుచేస్తారు?

డీఐఈవో: ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంపై ఇంకా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి: ఇంటర్ కళాశాలల్లో హరితహారం లక్ష్యం పూర్తయిందా?

డీఐఈవో: జిల్లాలో ప్రభుత్వ కళాశాలల్లో మూడో విడత హరితహారం లక్ష్యం 7,025 మొక్కలు కాగా, 7,100 మొక్కలు నాటడం జరిగింది. ప్రైవేటు కళాశాలల్లో 3,500 మొక్కలు లక్ష్యం కాగా, 3,700 మొక్కలు నాటాం. 42 కళాశాలల్లో హరిత రక్షణ కమిటీలను ఏర్పాటుచేశాం.

- నిజామాబాద్ అర్బన్

బాసర ఆలయ సమాచారం

- **అక్షర శ్రీకార పూజ :** ఆలయంలోని రెండు మండపాల్లో ఈ పూజలు జరుపుతారు. రూ. 100 టిక్కెట్టు వారికి ఆలయం వెలుపల గల మండపంలో, రూ. 1000 టిక్కెట్టు గల వారికి ప్రధాన ఆలయం ముందుభాగంలో నిర్వహిస్తారు. ఉదయం 6.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రతి రోజూ నిర్వహిస్తారు.
- **అభిషేక పూజ :** ఉదయం 4.30 గంటల నుంచి 6.00 గంటల వరకు జరుగును. రూ. 200 టిక్కెట్టుతో ఇద్దరికి అనుమతిస్తారు.
- **సాధారణ దర్శనం :** ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు అమ్మవారిని దర్శించుకోవచ్చు.
- **కుంకుమార్చన:** రూ.150 టికెట్టుతో ఆలయ ప్రాంగణంలోని మండపంలో ఈ పూజ నిర్వహించుకోవచ్చు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు జరుపుతారు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ పూజ నిర్వహిస్తారు.
- **ఇతర పూజలు :** ప్రతి శుక్రవారం మాత్రమే సువర్ణ పుష్పార్చన

రైతు సమాచారం

తస్మాత్ జాగ్రత్త!



పురుగు మందు పిచికారీ చేస్తున్న రైతు

పంటచేలకు పురుగుల మందు పిచికారీ చేసే రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే విషప్రభావానికి లోనయ్యే ప్రమాదముంటుంది. పురుగుల మందులు తయారయ్యే కర్మాగారాలు, నిల్వ ఉండే గిడ్డంగుల్లో పనిచేసే కార్మికులతో పోలిస్తే, పంట చేలకు పిచికారీ చేసే రైతులపైనే అధిక ప్రభావం పడుతుంది. సరైన రక్షణ చర్యలు తీసుకోకపోతే తక్షణం, దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ఒక్కోసారి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. ఈ క్రమంలో మందుల పిచికారీ సందర్భంగా విషప్రభావానికి లోనైన వ్యక్తికి అందించాల్సిన ప్రథమ చికిత్స గురించి జిల్లా వ్యవసాయాధికారులు వివరించారిలా..

❖ రైతులు పురుగుల మందు ప్రభావానికి గురైతే ప్రాథమిక చికిత్స తప్పనిసరి..

చర్మం ద్వారా..

పంట చేలపై మందులు పిచికారీ చేసేటప్పుడు శరీరంపై పడితే చర్మం ద్వారా విషపదార్థం లోపలికి చొచ్చుకుపోతుంది. పుండ్లు, గాయాలు ఉంటే మరింత సులభంగా ప్రవేశిస్తుంది.

ముక్కు ద్వారా..

పురుగుమందులు పిచికారీ చేస్తున్నప్పుడు వెలువడే రసాయనాలు, గాలిలో కలుస్తాయి. ఇవీ ముక్కు ద్వారా నేరుగా శరీరంలోకి ప్రవేశించి హానిచేస్తాయి.

నోటి ద్వారా ..

పురుగుమందులను ముట్టుకున్నప్పుడు గానీ, వాడిన తర్వాతగానీ చేతులు శుభ్రం చేసుకోవాలి. సబ్బుతో బాగా కడిగాకే ఆహారపానీయాలు తీసుకోవాలి. పైపైన కడిగి తిన్నప్పుడు పురుగుమందు అవశేషాలు నోటి ద్వారా శరీరం లోపలికి వెళ్తాయి. తద్వారా ఒక్కోసారి మరణం కూడా సంభవిస్తుంది.



ప్రథమ చికిత్స..



చర్మం మీద పురుగుల మందు పడినప్పుడు వెంటనే శుభ్రమైన నీరు, సబ్బుతో పలుమార్లు కడుక్కోవాలి. కంటిలోపడినప్పుడు కూడా జాగ్రత్తగా నీటితో శుభ్రం చేసుకోవాలి. చికిత్స కోసం వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. బట్టలపై పడినప్పుడు ఉతికి శుభ్రం చేసిన తర్వాతే ధరించాలి.

- ముక్కు ద్వారా పురుగుల మందు శరీరంలోకి వెళ్లినప్పుడు గాలి ధారాళంగా వచ్చే ప్రదేశంలో ఉంచాలి. శ్వాస తీసుకోవడం కష్టమైనా, పూర్తిగా ఆగిపోయినా వెంటనే కృత్రిమ శ్వాస ఇవ్వాలి. ఆరోగ్యకరమైన వ్యక్తి ఎవరైనా తన నోటి ద్వారా బాధితుడి నోటిలోకి గాలిని ఊది ఊపిరిపోయొచ్చు. విష ప్రభావానికి లోనైన వ్యక్తిని వీలైనంత త్వరగా వైద్యుడి వద్దకు తీసుకెళ్లాలి.
- నోటి ద్వారా విషం ప్రవేశించినప్పుడు లక్షణాలను బట్టి వెంటనే వాంతి చేయించాలి. గ్లాసు వేడి నీళ్లలో ఒక స్పూను ఉప్పు లేక, ఆవాల పొడి కలిపి తాగించాలి. గొంతులో వేళ్లు పెట్టి కక్కించాలి. కడుపులోని పదార్థం ఖాళీ అయ్యే వరకూ ఇలా చేస్తూనే ఉండాలి. 8 గ్రాముల చార్‌కోల్, 4 గ్రాముల మెగ్నీషియం ఆక్సైడ్ రసాయనాలను అరగ్లాసు వేడి నీళ్లలో కలిపి తాగించాలి. పాలు, గుడ్డులోని తెల్లసొన ఇస్తే జీర్ణాశయం లోపలి భాగానికి హాని కలగదు. వెంటనే వైద్యుడిని సంప్రదిస్తే జీర్ణాశయం, చిన్నపేగులను వీలైనంత శుభ్రం చేసి, చికిత్స అందిస్తారు.

- ఆర్మూర్ అర్బన్

Leader Voice

లీడర్ వాయిస్

కేసీఆర్ సారూ.. జర మా గోడు వినరూ!

- జి. ప్రవీణ్‌గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు



బాన్సువాడ టౌన్: అయ్యా కేసీఆర్ సారూ.. జర మా గోడును వినరాదూ.. మాకు కావాల్సింది చేపపిల్లలు, గొర్రెలు, బర్రెలు కాదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే చిన్న ఉద్యోగం వస్తుందనే ఆశతో ఉన్నాం. మీరేమో కులాల పేరుతో జాదు చేసి జనాలను తృప్తి చేస్తుండ్రు. లక్షలాది మంది విద్యార్థులు చదువును పూర్తిచేసుకుని ఉద్యోగం కోసం ఎదురుచూస్తూ ఏమి చేయాలో తోచక హోటళ్లు, షాపులు, పొలాల్లో పనులు చేసుకుంటుండ్రు. ఎన్నికల సమయంలో ఇంటికో ఉద్యోగం అంటివి, గిప్పుడేమో ఊరికో ఉద్యోగం గూడా ఇయ్యకపోతివి సారు. ఇదేనా 1,200 మంది విద్యార్థులు ప్రాణత్యాగాలు చేసి ఇప్పించిన మన బంగారు తెలంగాణలో అడిగిన వారికేమో ఏమీ ఇయ్యవు. అడగనోళ్లకేమో వేలకు వేలు జీతాలు అప్పనంగా పెంచుతవు. జర నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని ఉద్యోగావకాశాలు కల్పించరూ..

ఆధ్యాత్మికం

సాధన చతుష్టయం అంటే..

● శ్రీధర్‌శర్మ, అర్చకుడు



వివేకం, వైరాగ్యం, ఇంద్రియ నిగ్రహం, మోక్షం ఈ నాలుగింటిని సాధన చతుష్టయం అంటారు. వీటిని గుర్తుచేసుకుంటూ సాధన చేయాలి. నాలుగింటిని అవగాహన పెంచుకుని సాధనా తత్పురులు సాధన చేయడం ద్వారా బ్రహ్మవిచారణ కలుగుతుంది. సాధన క్రమంలో సాధనపరులకు ఎన్నో అవరోధాలు వస్తుంటాయి. వీటిని ఎదుర్కొంటూ ముందుకువెళితే మనిషి మాధవుడు అవుతాడు. సాధన చతుష్టయం క్రమంతో చేసే సాధన బ్రహ్మజ్ఞానాన్ని కలిగిస్తుందని శాస్త్రం చెబుతుంది.


- నిజామాబాద్ కల్చరల్

జర దేఖో!!

చెట్ల కిందనే పాఠాలు



చెట్ల కిందనే పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు



అద్దెభవనంలో కొనసాగుతున్న ఎస్సీ గురుకుల పాఠశాల


● గదుల కొరతతో ఇబ్బందుల్లో పోతంగల్ ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు
● ఒకే గదిలో ఉదయం తరగతులు .. సాయంత్రం వసతి
● ఆందోళన చెందుతున్న విద్యార్థినుల తల్లిదండ్రులు

నవీపేట: మండలంలోని పోతంగల్‌లో గల ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో గదుల కొరతతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2016-17సంవత్సరంలో మండలానికి మంజూరైన ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను మొదట నిజామాబాద్ మండలం కంజరలో తరగతులను నిర్వహించారు. అనంతరం విద్యా సంవత్సరం మధ్యలో పాఠశాలను మండలంలోని పోతంగల్‌లో ఉన్న అద్దె భవనంలో ఏర్పాటు చేశారు. గత సంవత్సరం 5,6,7వ తరగతు లలో 72 మంది విద్యార్థినులు చదువుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో 5,6,7, 8 తరగతులలో ప్రస్తుతం 128మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. ప్రస్తుతం పాఠశాలలో ఇరుకైన గదులు ఉండటంతో పగలు పాఠశాల తరగతులు నిర్వహిస్తుండగా రాత్రిపూట అదే తరగతి గదులలో విద్యార్థినులు వసతి సౌకర్యాన్ని పొందుతున్నారు. పైగా ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థినుల సంఖ్య పెరగడంతో ప్రస్తుతం ఉన్న గదులు సరిపోవడం లేదు. దీంతో వరండాతో పాటు చెట్ల కింద కూడా తరగతులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల సీట్లు పొందిన విద్యార్థినులలో సుమారు 20 మంది విద్యార్థినులకు వసతి సౌకర్యం లేకపోవడంతో వారిని అనుమతించలేదు. వీరికి సంబంధించిన టీసీలు పాఠశాలలో స్వీకరించినప్పటికీ పాఠశాలలో వసతి సౌకర్యం కల్పించినతర్వాతేనే విద్యార్థినులను తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం పాఠశాల ప్రారంభమై నెల పదిహేను రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ అదనపు గదుల నిర్మాణం చేపట్టలేదు. విద్యాసంవత్సరం ప్రారంభమైన తమ పిల్లలను ఇప్పటికీ పాఠశాలలో చేర్చుకోకపోవడం పట్ల పలువురు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన వెంటనే తమ పిల్లలను పాఠశాలలకు అనుమతించడంతో పాటు పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



వరండాలో తరగతి గదులు ..

అప్పుల బాధతో
వెల్కటూర్ తండాలో వ్యక్తి ఆత్మహత్య



ఉరివేసుకున్న మానవత్ అమర్‌సింగ్

మెండోర: మండలంలోని వెల్కటూర్ నడిమి తండాలో గురువారం మానవత్ అమర్‌సింగ్ తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందినట్లు మెండోర ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మానవత్ అమర్‌సింగ్ (37)కు ఇద్దరు కుమారులు ఉన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం గల్ఫ్ దేశమైన సౌదీ అరేబియా నుంచి తిరిగివచ్చాడు. అప్పటి నుంచి అప్పులు ఎక్కువై ఏపని చేయకుండా రోజు తాగుతూ ఇంటికి వచ్చేవాడని భార్య సుగుణ ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతిని భార్య సుగుణ ఇచ్చినా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

గొల్లగుట్ట తండాలో బాలిక అదృశ్యం



అరుణ (ఫైల్)

నిజామాబాద్ రూరల్: మండలం మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగుట్ట తండాకు చెందిన జాదవ్ అరుణ అనే బాలిక తప్పిపోయినట్లు బాలిక తల్లి ఫిర్యాదు చేశారని నిజామాబాద్ రూరల్ పోలీసుస్టేషన్ ఎస్‌హెచ్‌వో ఇందూరు జగదీష్ తెలిపారు. నగర శివార్లలోని గొల్లగుట్ట తండాకు చెందిన జాదవ్ కళావతి కూతురు అరుణ నగరంలోని మాణిక్ భవన్ పాఠశాలలో పదోతరగతి చదువుతుందని తెలిపారు. ఎప్పటిలాగే బుధవారం ఉదయం పాఠశాలకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన అరుణ సాయంత్రం వరకు ఇంటికి రాలేదన్నారు. దీంతో మాణిక్‌భవన్ పాఠశాలలో విచారించగా అసలు బాలిక పాఠశాలకు రాలేదని ఉపాధ్యాయులు చెప్పినట్లు బాలిక తల్లి కళావతి పేర్కొంది. తమ కూతురు తప్పిపోయినట్లు రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని ఇందూరు జగదీష్ తెలిపారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు.

ఖరీఫ్ కొనుగోళ్లపై జేసీ సమీక్ష

నిజామాబాద్ అర్బన్: రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లపై జేసీ వివిధ శాఖల అధికారులతో గురువారం ఆయన చాంబర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి నుంచే ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. గత ఖరీఫ్, రబీలో ఏర్పడిన ఇబ్బందుల దృష్ట్యా ముందస్తుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో డీఎస్‌వో కృష్ణప్రసాద్, డీఎం, డీసీవో, ఏడీ మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్యాంపరింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్



విద్యుత్ ట్యాంపరింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్‌చేసిన దృశ్యం

సుభాష్‌నగర్: నిజామాబాద్ సర్కిల్‌లో విద్యుత్ మీటర్ల ట్యాంపరింగ్‌కు పాల్పడుతున్న బోధన్ మండలానికి చెందిన కొత్తపల్లి సంజీవ్‌ను విజిలెన్స్ ఏపీటీఎస్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్‌గిరి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్తపల్లి సంజీవ్, షేక్ ఖయ్యూమ్‌లు ఇద్దరు కలిసి గత కొంతకాలంగా విద్యుత్ మీటర్ల ట్యాంపరింగ్‌కు పాల్పడుతున్నారని తెలిపారు. షేక్ ఖయ్యూమ్‌ను ఇదివరకే అరెస్ట్ చేయగా ఈ రోజు సంజీవ్‌ను అరెస్ట్ చేసి జిల్లా ఇన్‌చార్జి మొదటి అదనపు సెషన్స్ జడ్జి నిజామాబాద్ గారి ముందు హాజరుపర్చడమైందని అన్నారు. సంజీవ్‌కు 14 రోజుల రిమాండ్ విధించారు. సంజీవ్, షేక్ ఖయ్యూమ్‌లు కలిసి బోధన్ పట్టణం, ఎరాజ్‌పల్లి, రుద్రూర్, తదితర గ్రామాల్లో విద్యుత్ మీటర్లు ట్యాంపరింగ్ చేశారన్నారు. సంజీవ్‌తో పాటు ఇంటి యజమానులు వినియోగదారులమీద క్రిమినల్ కేసులు నమోదు చేసి వారికి జరిమాన విధించామన్నారు. రూ.20లక్షల వరకు జరిమాన కట్టించామని పేర్కొన్నారు. సుమారుగా రూ28 లక్షల రూపాయల జరిమాన విధించామన్నారు. విద్యుత్ వినియోగదారులు ఎవరైనా మీటర్ ట్యాంపరింగ్ చేయించుకుంటే వెంటనే ఎస్‌ఈ నిజామాబాద్ సర్కిల్ లేదా పోలీస్ విజిలెన్స్ ఏపీటీఎస్ నిజామాబాద్ వారిని సంప్రదించాలని ఏపీటీఎస్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్‌గిరి సూచించారు.

5న ఆర్ఎంఎస్ఏ ఆడిట్

నిజామాబాద్ అర్బన్: జిల్లాలోని కేజీబీవీ, మోడల్ స్కూల్, హైస్కూళ్లకు సంబంధించిన 2016-17 ఆర్ఎంఎస్ఏ నిధులకు సంబంధించిన ఆడిట్‌ను ఈనెల 5న జిల్లా కేంద్రంలోని శంకర్‌భవన్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి నాంపల్లి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ పనులకు సంబంధించిన రికార్డులు, అకౌంట్స్ తీసుకొని ఉదయం 10 గంటలకు తప్పక హాజరుకావాలని ప్రధానోపాధ్యాయులకు ఆయన సూచించారు.


బెజ్జంకి తహసీల్దార్‌పై కేసు నమోదు



విచారణ చేస్తున్న సీఐ

ఖిల్లా : జిల్లా భూభారతిలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో అవకతవకలకు పాల్పడి ప్రస్తుతం సిద్దిపేట్ జిల్లా బెజ్జంకి తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావ్‌పై కేసు నమోదు చేసినట్లు నగర ఇన్‌స్పెక్టర్ సుభాష్‌చంద్రభోస్ తెలిపారు. జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తూ విధి నిర్వహణలో భాగంగా సిబ్బంది పీఎఫ్, జీపీఎఫ్ డబ్బులను వాడుకున్నట్లు అభియోగంపై భూభారతి కమిషనర్ శశిధర్ విచారణ జరిపారు. ఈ విచారణలో పలు అక్రమాలు జరిగినట్లు ధ్రువీకరించినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో జేడీ ప్రసన్నలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

●●● ప్రాజెక్టుల సమాచారం ●●●



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.40	90.31	9.582	0	500
నిజాంసాగర్	1,405.00	1,380.30	17.5	1.352	0	0

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,700
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,300
వెండి	10 గ్రాములకు	రూ. 415

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : డీజే - 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : దర్శకుడు 11.15, 2.15,6.15, 9.15
నటరాజ్ : నిన్నుకోరి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : నక్షత్రం - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతంనంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : జబ్ హారీ మీట్ సెజల్ (హిందీ) - 6.15, 9.15, 11.15, 2.15.

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 : నక్షత్రం-10.35,
ఫిదా - 1.35, 4.30, 7.25 10.20
స్క్రీన్ 2 : దర్శకుడు- 10.50, 4.35
నక్షత్రం - 1.30, 7.30, 10.30
స్క్రీన్ 3 - జబ్ హారీ మీట్ సెజల్- 10.40, 4.20, 10.10 , గౌతమ్ నందా- 1.20, 07.15

- నిజామాబాద్ అర్బన్

హలో..హలో.. ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీఈఈ	9849371147	ఏఈవో	8099867771	ఎస్సై	9440795434
ఎఈఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

ఆనవాళ్లు కోల్పోయిన తూములు

● రాళ్లతో నిండిన పైపులు ● ఆందోళనలో అన్నదాతలు ● పట్టించుకోని సంబంధిత అధికారులు

జర దేఖో!!




షట్టర్లు లేని నిజాంసాగర్ డీ-74 తూము



శిథిలావస్థకు చేరిన లింకు కెనాల్ పైపులైన్

నందిపేట: నందిపేట మండల పరిధిలోని నిజాంసాగర్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ-74కెనాల్‌కు ఉన్న తూములు పూర్తిగా ఆనవాళ్లు కోల్పోయాయి. అర్గుల్ రాజారాం గుత్ప ఎత్తిపోతల పథకం గ్రావిటీ కెనాల్‌కు ఏర్పాటు చేసిన లింకు కెనాల్ పూర్తిగా ధ్వంసం అయ్యింది. నీటి విడుదల లేకపోవడంతో పెద్ద పెద్ద బండరాళ్లను పైపు లైన్లో నింపారు. పైపు లైన్ నుంచి ఉన్న ఓపెన్ కెనాల్‌లో చెత్త, చెదారం పారేశారు. అంతే కాకుండా పిచ్చి మొక్కలతో నిండి ఆనవాళ్లు కోల్పోయాయి. నందిపేట మండలంలోని ఆంధ్రనగర్ నుంచి చివరి ఆయకట్టు దత్తాపూర్ వరకు నిజాంసాగర్ ప్రాజెక్టు డి.74 కెనాల్‌కు పదుల సంఖ్యల్లో ఉన్న తూములు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్ని కూలిపోగా మరికొన్నింటిని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. మరికొన్నింటిని దొంగలు, ఆకతాయిలు ఎత్తుకెళ్లారు. గ్రామంలో ఉన్న ఇనుప దుకాణాల్లో అమ్మి సొమ్ము చేసుకున్నారు. మిగిలిన వాటిలో పెద్ద, పెద్ద రాళ్లు నింపారు. అయితే ప్రాజెక్టు, గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా నీటి విడుదల చేస్తే పంటలకు నీరందని పరిస్థితి ఏర్పడింది. వాటికి మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

సిమెంట్ లైనింగ్ చేయాలి..



నిజాసాగర్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్, పిల్ల కాల్వలు, అర్గుల్ రాజారాం ఎత్తిపోతల పథకం గ్రావిటీ కెనాల్‌కు సిమెంట్ లైనింగ్ చేయాలి. కాలువలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలి. అంతే కాకుండా జంగిల్ కట్టింగ్ చేయాలి. ఇరువైపుల ఉన్న కట్టలను వెడల్పు చేసి మట్టి, కంకర పోయాలి.

- సురకంటి రాజారెడ్డి, కిసాన్‌ఖేత్ జిల్లా నాయకుడు, నూత్‌పల్లి

తూముకు షట్టర్లు బిగించాలి..



ప్రతీ తూముకు షట్టర్లు బిగించాలి. అంతే కాకుండా శిథిలావస్థలో ఉన్న తూముల స్థానంలో కొత్త వాటిని నిర్మించాలి. కెనాల్‌లో పేరుకు పోయిన పూడికను తొలగించాలి. ఎగువకు నీరు చేరడానికి తూముల వద్ద సిమెంట్‌తో బెడ్డులు నిర్మిస్తే బాగుంటుంది. లేదంటే నీళ్లు అందని రైతులు కట్టలో అడ్డంగా కట్టలు వేస్తారు.

- ఎస్‌కే. జావేద్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి, నందిపేట

వడ్డెరలకు ఉపాధి కల్పించాలని వినతి

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణంలోని వడ్డెర కాలనీ వాసులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీఆర్‌ఎస్ నాయకుడు ఖాందేశ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం వడ్డెర కాలని వాసులు ఎక్సైజ్ సీఐను కలిసి వినతి పత్రం అందజేశారు. గుడుంబా రహిత ప్రాంతంగా చేయడానికి ప్రమాణం చేసి ఏడాది గడుస్తున్నా ఉపాధి పొందలేకపోయారని, గతంలో గుడుంబా విక్రయాలు మానుకుంటే ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికి అమలు కావడం లేదన్నారు. వడ్డెర కాలనీలో ఉపాధి కోల్పోయిన వారందరికి ఉపాధి కల్పించి, రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మెమోరాండంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంతోష్ , రాజు, బుచ్చన్న, ఎల్లయ్య, రాజమణి, పోసాని, లక్ష్మీ, ఎల్లవ్వ , గంగు, మల్లవ్వ ఉన్నారు.



ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం అందజేస్తున్న వడ్డెర కాలనీ వాసులు

ఇంటర్వ్యూ

ఫ్లోరైడ్ టెస్టింగ్ తర్వాతే చేతి పంపు, బోరులోని నీటిని వాడాలి



ప్రియాంక, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్, నందిపేట

ఆంధ్రజ్యోతి: కలుషిత నీటితో ఎటువంటి రోగాలు వస్తాయి?

ఏఈ: టైఫాయిడ్, వాంతులు, కలరా, అతిసార, పచ్చకామెర్లు, పోలియో, బంక విరేచనాలు తదితర వ్యాధులు సంక్రమిస్తాయి.

ఆంధ్రజ్యోతి: కలుషిత నీరు తాగడం వలన ఇంకా ఎటువంటి అనర్థాలు సంభవిస్తాయి?

ఏఈ: మోకాళ్ల నొప్పులు, ఎముకలు విరిగిపోవడం, పంటిపై గార మొదలగు వ్యాధులు ఫ్లోరైడ్ వలన వస్తాయి. ఇవేకాక కలుషిత నీటితో నీళ్ల విరేచనాలు తదితర వ్యాధులు సంక్రమిస్తాయి.

ఆంధ్రజ్యోతి: ప్రతీ రోజు ఎటువంటి నీటిని తాగాలి?

ఏఈ: ఫ్లోరైడ్ టెస్టింగ్ తర్వాత చేతి పంపు, బోరులోని నీటిని మాత్రమే తాగాలి.

ఆంధ్రజ్యోతి: ఒక మనిషి రోజుకు ఎన్ని లీటర్ల నీటిని తాగాలి?

ఏఈ: మంచి నీరు రోజుకు 3 లీటర్లు తాగితే మనుషులు ఆరోగ్యవంతంగా ఉంటారు.

ఆంధ్రజ్యోతి: ఏ నీటిని అసలే తాగరాదు?

ఏఈ: వాగులో నీటిని, ప్లాటు ఫారాలు లేని చేతి పంపులు, బోరుల నీటిని తాగరాదు?


ఆంధ్రజ్యోతి: అధిక ఫ్లోరైడ్, క్లోరైడ్ ఉన్న గ్రామాల్లో తాగునీటిని ఎలా అందిస్తున్నారు?

ఏఈ: సీపీ.డబ్ల్యూఎస్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన రక్షిత మంచి నీటి పథకాల ద్వారా తాగు నీటిని ప్రజలకు అందిస్తున్నాం.

-నందిపేట

లెన్స్ స్టోరీ

వృథాగా బోరుబావి



నందిపేట మండల కేంద్రానికి సమీపంలో ఉన్న పలుగుట్ట ప్రాంతంలో దర్గాలో ఉన్న బోరుబావి వృథాగా పడిఉంది. కరెంటు కనెక్షన్ లేదు. విద్యార్థులు అందులో రాళ్లు వేస్తున్నారు. అది పనికి రాకుండా పోయే ప్రమాదం ఉంది. వాడుకలోకి తీసుకురావాలని ముస్లిం మైనార్టీ యువకులు కోరుతున్నారు.

-నందిపేట

వైభవంగా జెండా బాలాజీ జాతర



స్వామి దర్శనం కోసం బారులు తీరిన జనం



జెండా బాలాజీని మొక్కుతున్న భక్తులు



జాతరలో వెలసిన దుకాణాలు

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలో జెండా బాలాజీ జాతర గురువారం వైభ వంగా జరిగింది. జెండా బాలాజీ, వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. పట్టణంలో పాటు చుట్టుప్రక్కల గ్రా మాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సర్వసమాజ్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించారు. జాతరలో తినుబండారులు, ఆట వస్తువులు, దుకాణాలు వెలిసాయి. సాయంత్రం డప్పు వాయిద్యాల మధ్య జెండాను భక్తి శ్రద్ధలతో ఆలయం నుంచి పట్టణ శివారు వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి అంకాపూర్ గ్రామస్తులకు అప్పగించారు.స్వామి వారి నామాలతో ఏడుకొండలవాడ గోవిందా, గోవిందా నినాదాలతో భక్తుల తమ భక్తిచాటారు.డీఎస్పీ శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

'హరితహారంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి'



మిర్దాపల్లిలో అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఆర్మూర్ రూరల్ : తెలంగాణ హరితహారంలో ఆర్మూర్ మండలానికి మొక్కలు నాటడంలో అదనంగా నిర్దేశించిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో లింగయ్య అన్నారు. మండలంలోని మిర్దాపల్లి, రాంపూర్ గ్రామాలలో గురువారం హరితహారం పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి లక్ష్యంగా నిర్దేశించిన 40 వేల మొక్కలను నాటామని అదనంగా మండలానికి 7 లక్షల 94 వేల 329 మొక్కలు నాటాలని లక్ష్యం కాగా 5 లక్షల 39 వేల 852 మొక్కలు నాటామని మిగిలిన మొక్కలను త్వరలో నాటించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌కు తప్పని సరిగా కంచెను ఏర్పాటు చేసి ప్రతీరోజు నీటిని పోయాలని ఈజీఎస్ సిబ్బందికి ఆయన సూచించారు.

ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు ప్రారంభం

ఆర్మూర్ అర్బన్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు తెడ్డు రవికిరణ్, జిల్లా అధ్యక్షుడు గంధమాల నాగభూషణం, ఎంఎస్‌ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి మైలారం బాలు, బచ్చపల్లి దేవన్న, బాబువాగ్మారి, పాలికేర్‌హరి, సిర్రసాయిలు ,గణేష్, దీక్షలో కూర్చున్నారు. వీరికి ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకుడు కేసాయ పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు తెడ్డు రవికిరణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ బిల్లును జాప్యం చేయకుండా వెంటనే పార్లమెంట్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో ఈ నెల8,9 తేదీలో ధర్నాలు, రాస్తారోకో చేపడతామని 10న కలెక్టరేట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హలో..హలో.. నందిపేట్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9491036913	వైద్యాధికారి	8897969543	ఎస్‌ఐ	9440795436
ఎంపీడీవో	9989050838	పశువైద్యాధికారి	9491377744	హౌసింగ్ ఏఈఈ	7799722949
ట్రాన్స్‌కో ఏడీఏ	9440811622	ట్రాన్స్‌కోఏఈ	9440811621	డిప్యూటీ తహసీల్దార్	984842003
ఎంఈవో	9949966300	ట్రాన్స్‌కోఏఈ నూత్‌పల్లి	9440811622	మండల వ్యవసాయాధికారి	8886613133
ఆర్‌డబ్ల్యూఎస్‌ఏఈ	9959558287				

హరిత హారం అంటే ఇదేనా?


బజార్ కొత్తూర్ శివారులో ఎండిన మొక్క


ఉమ్మెడలో మోడుబారిన మొక్కలు


లక్కంపల్లి శివారులోని ఇదీ మొక్క పరిస్థితి

నందిపేట: రాష్ట్ర ప్రభుత్వం హరిత హారం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతీ ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు పదే పదే అధికారులను ఆదేశిస్తున్న తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. హరిత హారం పేరిట గ్రామాల్లోకి వెళ్లిన ప్రజా ప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటి ఫొటోలకు ఫోజులిస్తూ చేతులు కడుక్కుంటున్నారు. మొక్కలు నాటిని తర్వాత వాటికి ట్రీగార్డులు ఏర్పాటు చేశారా? లేదా? మొక్కలను నీళ్ల పోస్తున్నారా? లేదా అనే విషయాలను పట్టించుకోవడం లేదు. దీంతో నందిపేట మండలంలో ఉమ్మెడ, బజార్ కొత్తూర్, చింరాజ్‌పల్లి, లక్కంపల్లి, వెల్మల్, కంఠం తదితర గ్రామంలో హరిత హారం'హరి' అంటోంది. మూడు రోజుల క్రితం పెట్టిన మొక్కలు అప్పుడే మోడు బారాయి. పెట్టింది 20వేల నుంచి 30వేల మొక్కల్లో సగానికి సగం ఎండు ముఖం పట్టాయి. నీళ్ల పోయక కొన్ని ఎండు ముఖం పడితే మరికొన్ని ప్లాస్టిక్ కవర్ తీక అట్లాగే పెట్టడంతో మోడు బారాయి. వర్షాభావం కారణంగా పచ్చని గట్ల మధ్య మోడు బారిన మొక్కలు ఎండి పోయి కళాహీనంగా కనిపిస్తున్నాయి. అలాగే పలు నర్సరీలలో ఉన్న మొక్కలకు నీరు అందించకపోవడంతో వేలాది మొక్కలు ఎండు ముఖం పట్టాయి. గ్రామంలోనే వేల సంఖ్యలో మొక్కలు పెట్టుకొని మొక్కల కొరత ఉందని అధికారులు, ప్రజా ప్రతినిధులు కుంటి సాకులు చెబుతున్నారు. పై అధికారులనే బోల్తా కొడుతున్నారు. నాటిన మొక్కలకు కంచె(ట్రీగార్డు) ఏర్పాటు చేస్తున్నామని, ఈ వ్యవహారం ఐకేపీ చూసుకుంటుందని వివరిస్తు న్నారు. మొక్కల కొరత ఉండడంతో గ్రామానికి 40వేల మొక్కల లక్ష్యం పూర్తి చేయలేక పోతున్నామని నివేదికలు తయారు చేస్తున్నారు. కాని వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రతీ గ్రామంలో మొక్కలు మోడుబారుతున్నాయి. హరితహారం సక్సెస్ కావాలంటూ గ్రామస్థులు కోరారు. ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

ఫత్తేపూర్ పాఠశాలలో వృక్ష రక్షాబంధన్


మొక్కలకు రాఖీలు కడుతున్న విద్యార్థినులు

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం విద్యార్థిని, విద్యార్థులు వృక్షా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలకు రక్షాబంధన్ చేసి పర్యావరణ పరిరక్షణకు పాటు పడుతామని విద్యార్థులు ప్రతిజ్ఞా చేశారు. వివిధ రకాల మొక్కలు, పూవ్వులు, ఆకులు, డిజన్‌లతో రాఖీలు తయారు చేసి మొక్కలకు రాఖీలు కట్లారు. అనంతరం విద్యార్థినులు తయారు చేసిన రాఖీలను ఉపాధ్యాయులకు విద్యార్థులకు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్ నర్సయ్య, ఉపాధ్యాయులు నరహరి, సౌడ రవి, గంగాప్రకాష్, రాజేశ్వర్, సుదర్శన్, సంతోష్, చంద్రకళ పాల్గొన్నారు.

నలంద హైస్కూల్‌లో..

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని నలంద హై స్కూల్‌లో గురువారం వృక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కలను కాపాడాలి, అవి మనల్ని కాపాడుతాయి అనే నినాదాలతో విద్యార్థులు వృక్షా బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచాలని మొక్కలను కుటుంబ సభ్యులుగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాగర్, కరస్పాండెంట్ సాగర్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలను కంటికి రెప్పలా కాపాడాలి

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని ఆర్టీసి డిపోలో గురువారం ఆర్టీసి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ స్వాతి సింగ్ బబ్లు హాజరై ఆర్టీసీ కార్మికులతో కలిసి మొక్కలు నాటి, నీరు పోశారు. అనంతరం ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతీఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలు నాటడమే కాదు, వాటిని కంటికి రెప్పలా కాపాడుకుంటు మొక్కలు వృక్షాలై మానవ మనుగడకు ఎన్నో లాభాలను చేకూర్చుతుందన్నారు. ఆర్టీసీ డిపోను మొక్కలతో సుందర వనంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది జీజీరాం, కార్మికులు పాల్గొన్నారు.

దేగాం పీహెచ్‌సీలో..

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలంలోని దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గురువారం తెలంగాణ హరితహారంలో భాగంగా వైద్య సిబ్బంది మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే గాక వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారిని స్వాతివినూత్న అన్నారు. వైద్య సిబ్బంది ఒక్కక్కరు 5 మొక్కల చొప్పున నాటి వాటిని కాపాడే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గోవింద్‌పేట్ జీపీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీపీవో


నూతన జీపీ భవనాన్ని పరిశీలిస్తున్న డీపీవో కృష్ణమూర్తి

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలంలోని గోవింద్‌పేట్ గ్రామాన్ని గురువారం జిల్లా పంచాయితీ అధికారి కృష్ణమూర్తి అకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయితీ రికార్డులను పరిశీలించారు. జీపీడీపీ, ఇంటి పన్నుల వసూళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ ప్రియా సాఫ్ట్‌లో జీపీడీపీ ఇంటి పన్నుల వసూళ్ల వివరాలను పొందుపరచాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని క్రమం తప్పకుండా ట్యాంకులలో క్లోరినేషన్ చేయించాలన్నారు.జీపీభవన నిర్మాణా పనులకు డీపీవో పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డీపీవో వెంట పంచాయితీ కార్యదర్శి గంగామోహన్, జూనియర్ అసిస్టెంట్ ప్రియాంక వున్నారు.

ఏర్గట్ల అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాలు

ఏర్గట్ల : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ శివన్నోల్ల వైష్ణవి, సీడీపీవో సుధారాణి, సూపర్ వైజర్ సుగుణ పాల్గొని తల్లి పాలు పుట్టిన బిడ్డలకు మంచివి అని అప్పుడే పుట్టిన బిడ్డలకు ముర్రిపాలు పట్టించాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శారదమ్మ, చంద్రకళ గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయానికి తరలి వచ్చిన గ్రామ సేవకులు


తహసీల్ కార్యాలయం వద్ద సమావేశమైన వతన్‌దారులు

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టంణంలోని గ్రామ సేవకుల సంఘ భవనం విక్రయంపై రెండు గ్రామ సేవకుల మధ్య గురువారం వివాదం చెలరేగింది. గ్రామ సేవకులు కొందరు గ్రామ సేవకుల సంఘం విక్రయించడంలో తమది వాటా ఉందని అందులో తమకు వాటా కావాలని 9 మండలాల్లోని వతన్‌దారులు కోరారు. అధిక ధర పలుకుతున్న భవనాన్ని తక్కువ ధరకు విక్రయించడం ఏమిటని ఇరువురి గ్రామ సేవకుల మధ్య వివాదం నెలకొంది. కొందరు గ్రామ సేవకులుగా పనిచేసినప్పుడు వతన్‌గా కొనసాగేది గతంలో ప్రభుత్వం గ్రామసేవకుల వతన్‌గా తొలగించడంతో కుటుంబంలోని ఒకరిని వీఆర్‌ఏలుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం వతన్ అమ్మకున్నాం కాని ఉమ్మడి ఆస్తి అయిన గ్రామ సేవకుల సంఘం భవనంలో తమకు వాటా ఉందని ఇరువురి మధ్య వాగ్వాదం సాగింది. ఇరువురి మధ్య చర్చించిన ఫలితం లేకపోవడంతో సమస్య వాయిదా పడింది.

గోవింద్‌పేట్ సొసైటీని సందర్శించిన పొలాస విద్యార్థులు

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలంలోని గోవింద్ పేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని గురువారం పొలాస వ్యవసాయ కాళాశాల విద్యార్డులు సందర్శించారు. గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో బాగంగా వ్యవసాయ కళాశాల విద్యార్డులు మదుకర్, అల్మాస్, సందీప్, నాగరాజు, సాయికృష్ణ, బీంరావ్, మహేష్‌లు , సంఘ కార్యాలయాన్ని సందర్శించి పీఏసీఎస్ పనిచేసే విదానం రైతులకు అందిస్తున్న సేవలు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తుల సౌకర్యార్థం డిపాజిట్ సెంటర్, చౌక ధరల దుకాణం, నిర్వహిస్తున్నామని సీఇవో విద్యార్డులకు వివరించారు.

'ప్రశాంత్‌రెడ్డి ఆలోచతోనే.. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పునరుజ్జీవ పథకం'


ఏర్గట్ల: మిషన్ భగీరథ వైస్ చైర్మన్ బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మదిలోని ఆలోచనే శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పునరుజ్జీవన పథకం అని టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పూర్ణానందం అన్నారు. మండల కేంద్రంలో గురువారం టీఆర్‌ఎస్ పార్టీ మండల స్థాయి సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పునరుజ్జీవన పథకం శంకుస్థాపనకు ముఖ్యమంత్రి కేసీఆర్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావ్, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి ఈ నెల 10వ తేదిన శ్రీరాంసాగర్‌కు వస్తున్నారని అలాగే బహరంగ సభలో పాల్గొంటారని ఆయన అన్నారు. ఇట్టి శంకుస్థాపన కార్యక్రమానికి ఏర్గట్ల మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఇంటికొక్కరు తరలిరావాలని ఆయన అన్నారు. మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు నిర్మించడం వల్ల శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీటి కళ తప్పిందని అన్నారు. ఆయకట్టు ప్రాంతాలైన బాల్కొండ, మెండోరా, మోర్తాడ్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల రైతులు ఎన్నో రకాలుగా నీరు వదలాలని కోరగా బాల్కొండ ఎమ్మెల్యే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, కవితల దృష్టికి తీసుకెళ్లగా కాళేశ్వరం నుంచి మిడ్ మానేరు డ్యామ్ వరకు ఇక్కడ నుంచి శ్రీరాంసాగర్ వరద కాలువ అయినటువంటి ప్రాంతం గుండా నీటిని స్టోరేజీ చేసి పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ప్రతీ నిత్యం నిండు కుండాల నీరు ఉంచాలనే ధృడ సంకల్పంతో 1050 కోట్ల నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి శ్రీనివాస్, అంజిరెడ్డి, మైనారిటీ అధ్యక్షడు జైనోద్దీన్, దండోవోయిన సాయన్న, దొబ్బల రాజేష్, మండలంలోని టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'ఓఎంఆర్ షీట్ల గల్లంతు, ఔట్ సోర్సింగ్ పోస్టులు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి'

ఆర్మూర్ అర్బన్: తెలంగాణ యూనివర్సిటీలో 2013-14 సంవత్సరంలో జరిగిన పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ఓఎంఆర్ షీట్ల గల్లంతు, ఔట్ సోర్సింగ్ పోస్టులను విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుమన్ అన్నారు. ఆర్మూర్‌లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వీసీ సాంబయ్య నియమించిన త్రిసభ్య కమిటీ ముందు కెళ్తుందా లేక గతంలో నియమించిన ఏకసభ్య కమిటీలా మారుతుందా అని అనుమానాలు వ్యక్తం చేశారు.విద్యార్థి సంఘ నేతలు ఒత్తిడి చేస్తే కొన్ని పోస్టులను ఇచ్చానని, విక్రయిం చుకుంటారని అనుకోలేదని ప్రకటించిన వీసీ వారి పేర్లు ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. గతంలో అక్రమంగా పొందిన ఉద్యోగులతో పాటు కొత్త అభ్యర్థుల దరఖాస్తులు స్వీకరించడంపై సమాధానం చెప్పాలన్నారు. ఓఎంఆర్ షీట్ల గల్లంతు, అక్రమంగా ఉద్యోగాలు భర్తీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి జె. సంతోస్, ఎం. రాము, సాయి, పాల్గొన్నారు.

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



గోల్ఫ్ సాధించాడు



హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్నగ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.



పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్‌ఆర్‌ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్



శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!

మీకుతెలుసా?


'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.







బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.

మన టీవీకి మంగళం!


నిజామాబాద్ జిల్లాలోని ఓ పాఠశాలలో మూలనపడ్డ టీవీ ఇలా..

- చతుర్విధ ప్రక్రియతో పక్కకు
- గందరగోళంలో విద్యార్థులు
- ఇది సరైన సమయం కాదంటున్న ఉపాధ్యాయులు

నిజామాబాద్ అర్బన్: మనటీవీ ద్వారా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గణిత, భౌతిక, జీవ, సాంఘిక శాస్త్రలలో విషయాలను వివరించేందుకు ప్రభుత్వం మనటీవీ కార్యక్రమాన్ని రూపొందించింది. కానీ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన చతుర్విద ప్రక్రియతో ప్రభుత్వ పాఠశాలల్లో మనటీవీ ప్రసారాలకు మంగళం పాడినట్లుగా తెలుస్తోంది. జిల్లాలో 284 ఉన్నత పాఠశాలలు ఉండగా ప్రస్తుతం 198 ఉన్నత పాఠశాలల్లో మనటీవీ ప్రసారాలు జరుగుతున్నాయి. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రాలలో ప్రతీ రోజు ఒక సబ్జెక్టు నిపుణులతో విద్యార్థులకు టీవీ ద్వారా పాఠాలు బోధిస్తారు. ఉదయం 10.30గంటల నుంచి మొదలుకొని సాయంత్రం వరకు ఒక్కో తరగతికి మన టీవీ ద్వారా షెడ్యుల్ ప్రకారం విషయ బోధన చేస్తారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఉండేందుకే మనటీవీ ప్రసారాలను ప్రదర్శిస్తున్నారు. మనటీవీ ప్రసారాలు సైతం సక్రమంగా లేవనే విమర్శలు ఉన్నాయి. సిలబస్ కూడా సక్రమంగా లేక విద్యార్థులు గతంలో ఇబ్బందులు పడ్డారు. పాఠశాలల్లో కనీస వసతులు, కరెంటు లేక మనటీవీ ప్రసారాలు సక్రమంగా జరగలేదు. తాజాగా చతుర్విద ప్రక్రియతో తాత్కాలికంగా మనటీవీ ప్రసారాలను పాఠశాలల్లో నిలిపివేసినట్లుగా తెలుస్తోంది. మనటీవీ షెడ్యుల్, చతుర్విద ప్రక్రియ షెడ్యుల్ విద్యార్థులకు ఒకేసారి నిర్వహించడం కష్టతరం అనే భావనతో తాత్కాలికంగా మనటీవీ ప్రసారాలకు ఉన్నత పాఠశాలల్లో బ్రేక్ వేసినట్లుగా సమాచారం.

గందరగోళ పరిస్థితులు..

మనటీవీ ప్రసారాలకుతోడు 1వ తేదీ నుంచి ప్రారంభమైన చతుర్విద బోధన పద్ధతితో అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు గందరగోళానికి గురవుతున్నారు. తరగతులలో వెనుకబడిన విద్యార్థులకు చతుర్విద ప్రక్రియ ద్వారా పాఠాలు బోధిస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమై రెండునెలలు అయిన తర్వాత ఈ ప్రక్రియ ప్రారంభించడం వల్ల ఇప్పటికీ పూర్తయిన పాఠ్యంశాలు మళ్లీ మళ్లీ చెప్పడం ఏమిటని ఉపాధ్యాయులు గందరగోళానికి గురవుతున్నారు. ఎప్పుడో వేసవి సెలవుల్లో నిర్వహించాల్సిన చతుర్విద ప్రక్రియ ఇప్పుడు నిర్వహించడం ద్వారా చదువులో ముందున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు చెబుతున్నారు. సజావుగా సాగుతున్న మనటీవీ ప్రసార పాఠాలను పక్కనపెట్టి చతుర్విద ప్రక్రియ నిర్వహించడం వల్ల విద్యార్థులకు పెద్దగా ప్రయోజనం ఏమీ లేదని పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు.

మనటీవీ ప్రసారాలు కొనసాగుతున్నాయి..



చతుర్విద ప్రక్రియ వల్ల మనటీవీ ప్రసారాలకు ఎలాంటి ఇబ్బంది లేదు. జిల్లాలో యథావిధిగా మనటీవీ ప్రసారాలు కొనసాగుతున్నాయి. మనటీవీ ప్రసారాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దు.

- నాంపల్లి రాజేష్, డీఈవో, నిజామాబాద్

సెలవుల్లో నిర్వహించాల్సింది...

- వెనిగళ్ల సురేష్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు, నిజామాబాద్



1వ తేదీ నుంచి ప్రారంభించిన చతుర్విద ప్రక్రియ వల్ల ప్రస్తుత తరగతులు ఇబ్బందికి గురవుతున్నాయి. చదువులో వెనుకబడిన వారికి ఈ ప్రక్రియ ద్వారా బోధన అభినందించాల్సిందే కానీ వేసవి సెలవుల్లో నిర్వహిస్తే బాగుండేది. ప్రస్తుతం ఫార్మెటీవ్-1 పరీక్షలు ముగిసిన తర్వాత 'సీ'గ్రేడ్ విద్యార్థులకు బోధన చేయడం వల్ల మిగతా విద్యార్థులు ఇబ్బంది పడతారు. ప్రభుత్వం ఈ నిర్ణయంపై పునరాలోచించాలి.

అపరిశుభ్రతకు నిలయాలుగా హోటళ్లు!

- శుచీశుభ్రతను మరుస్తున్న నిర్వాహకులు
- ప్రజారోగ్యంపై మున్సిపల్ యంత్రాంగానికి పట్టింపు కరువు

బోధన్‌టౌన్: నగరాలు, పట్టణాలు, మండల కేంద్రాలు అంటూ తేడా లేకుండా హోటళ్లు వెలుస్తున్నాయి. ప్రజారోగ్యాన్ని పట్టించుకోని హోటల్ నిర్వాహకులు లాభార్జననే ప్రధాన ఎజెండా వ్యాపారాన్ని సాగిస్తున్నారు. శుచీ, శుభ్రతను మరిచి అపరిశుభ్రత మధ్యే టిఫిన్లు, ఇతర పదార్థాలను అందిస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఈగల బెడద అధికంగా ఉంటుంది ఈ నేపథ్యంలో తప్పనిసరి శుభ్రతను పాటించాల్సి ఉంటుంది. శుభ్రతను పాటించకపోవడంతో దీని ప్రభావం హోటల్‌కు వచ్చే ప్రజలపై పడుతోంది. అపరిశుభ్రత వాతావరణంలో భుజించడంతో రోగాల బారిన పడే ప్రమాదాలు ఉన్నాయి. ప్రతీ హోటల్ శుభ్రతపై మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అధికారుల దాడుల జాడ లేకుండా పోతుంది. మచ్చుకైన దాడులు చేయకపోవడంతో హోటల్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. శుభ్రత లేదని ఎవరైన ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పే పరిస్థితులు తలెత్తుతున్నాయి. అధికారులు హోటళ్ల వైపు కన్నెత్తి సైతం చూడకపోవడంతో సమస్య మరింత జఠిలమవుతుంది. అపరిశుభ్రత మధ్యే టీ, టిఫిన్స్, అల్పాహారం, స్వీట్లు, ఇతర తినుబండరాలను అందిస్తుండటంతో వాటిలో నాణ్యత ప్రమాణాలు కరువవుతున్నాయి. ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన మున్సిపల్ యంత్రాంగం కార్యాలయాలకే పరిమితం కావడంతో హోటళ్ల నిర్వాహణ లాభాపేక్షతో ముందుకుసాగుతోంది. ప్రజారోగ్యాన్ని విస్మరించి నిబంధలను ఉల్లఘిస్తున్న హోటళ్లపై దాడులు నిర్వహించి జరిమానలు విధించమో, కేసులు నమోదు చేయడమో చేయాల్సి ఉన్న ఈ దిశగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టడం లేదు. అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారుతోంది.

నాణ్యతా ప్రమాణాలు శూన్యం..

ఇక ధరల విషయానికొస్తే నగర కేంద్రాలలో ఉన్న ధరలే పట్టణ కేంద్రాలలో నిర్వాహకులు అమలు చేస్తున్నారు. ధరలకు తగ్గట్టుగా సేవలందించడంలో మాత్రం హోటల్ నిర్వాహకులు విఫలమవుతున్నారు. టిఫిన్ విషయానికి వస్తే నగర కేంద్రంలో 25రూపాయల నుంచి 30రూపాయల వరకు ఉండగా బోధన్ పట్టణంలో సైతం 25రూపాయల నుంచి 30రూపాయల వరకు ఉంది. ఫుల్ టీ 12రూపాయలు, సింగల్ టీ 8రూపాయల ధరలను నిర్ణయించి సామాన్య ప్రజలను ధరలతో బాదుతున్నారు. కేజీ స్వీట్లు 200 రూపాయలపైనే ధరలు ఉన్నాయి. టీ తాగేందుకు వెళ్తే ఈగలు స్వైర విహారం చేస్తున్నాయంటే హోటల్ నిర్వాహకులు ఎంతటి శుభ్రత పాటిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి శుభ్రత పాటించని హోటళ్లపై దాడులు నిర్వహించాల్సిన అవసరం ఎంతైన ఉంది. లేదంటే అధికారులు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యంతో ప్రజలు రోగాల బారిన ప్రమాదముంది. ఈ విషయమై అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

'తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలి'

నవీపేట: ప్రతీ ఒక్కరు తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని వీరిని గౌరవిస్తే ప్రపంచం మనల్ని గౌరవిస్తుందని లీడ్ ఇండియా 2020 జిల్లా శిక్షణ కో-ఆర్డినేటర్ రంజిత్ అన్నారు. గురువారం మండలంలోని జన్నేపల్లి ఎస్ఎస్ఆర్ పాఠశాలలో విద్యార్థులకు మానవత విలువలు, నాయకత్వ లక్షణాలు వంటి అంశాలపై అవగాహన ముగింపు సమావేశంలో మాట్లాడారు. లీడ్ ఇండియా 2020ఫౌండేషన్‌ను 2003సంవత్సరంలో భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం చేతుల మీదుగా ప్రారంభించబడిందన్నారు. నేటి రోజుల్లో వ్యక్తి సమస్యలు దేశ సమస్యలుగా మారుతున్నాయని దేశం అభివృద్ధి చెందాలంటే వ్యక్తి పరిపూర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు శ్రీహరి, హనీష్, శ్రీనివాస్, ఎస్ఎస్ఆర్ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లీడ్ ఇండియా 2020 నిజామాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్

అభివృద్ధి పథకాలపై కలెక్టర్ సమీక్ష

- సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా నిజామాబాద్ జిల్లా అధికారుల్లో కదలిక


సమీక్షలో పాల్గొన్న అధికారులు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

సీఎం కేసీఆర్ నిజామాబాద్ జిల్లా పర్యటన షెడ్యూల్ ఖరారు కావడంతో జిల్లా యంత్రాంగం కసరత్తు మొదలు పెట్టింది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రధాన పథకాలను సమీక్షిస్తున్నారు. ఇప్పటి వరకు చేరుకున్న లక్ష్యాలను సమీక్షిస్తున్నారు. సీఎం వచ్చేలోపు అన్ని కార్యక్రమాలు పూర్తి చేయాలని ఆదేశాలు ఇస్తున్నారు. కలెక్టర్ డాక్టర్ యోగితారాణా గురువారం తన ఛాంబర్‌లో ప్రధానమైన పథకాలు ఉపాధిహామీ, మిషన్‌భగీరథ, డబుల్ బెడ్‌రూంలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. పనుల ప్రగతిని తెలుసుకున్నారు. త్వరగా చేయాలని కోరారు. ఉపాధి హామీ ద్వారా అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, షాదీఖానాల నిర్మాణం, సీసీరోడ్లు, కాంపౌండ్‌వాల్స్ నిర్మాణాలను సమీక్షించారు. చివరిదశకు వచ్చిన వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. భవన నిర్మాణాలకు ఇప్పటి వరకు మొదలుపెట్టనిచోట సంబంధిత తహసీల్దార్లను దృష్టికి తీసుకువెళ్లి స్థల సేకరణ చేయాలని కోరారు. భవనాలు పూర్తయిన వాటిలో పెయింటింగ్‌లు వేయించాలన్నారు. వివిధ చరిత్రను తెలిపే చిత్రపటాలను వేయాలని కోరారు. అధికారులు పనుల పట్ల అప్రమత్తంగా ఉండి పూర్తి చేయాలన్నారు. మండల సమాఖ్య భవనాలు పూర్తయిన చోట ఆగస్టు 15న ప్రారంభించాలని కోరారు. జిల్లాలో చేపట్టిన మిషన్ భగీరథ పనులను వేగవంతం చేయాలన్నారు. ఇప్పటి వరకు కేవలం 60 శాతమే పూర్తయ్యాయని ఆమె తెలిపారు. మిగతా పనులను సెప్టెంబరు నెలలోపు పూర్తి చేయాలన్నారు. రిజర్వాయర్‌ల నుంచి గ్రామాలకు వెళ్లే పైప్‌లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇంటెక్ వెల్స్ పనులను ఎప్పటికి పూర్తిచేస్తారో చెప్పాలని అధికారులను కోరారు. జిల్లాలో మిషన్‌భగీరథ కింద చేసే పనులను నాణ్యతగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతగా చేయని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని హెచ్చరించారు. జిల్లాలో డబుల్ బెడ్‌రూంల నిర్మాణాలను త్వరగా చేపట్టాలని కోరారు. ఇళ్ల నిర్మాణాలకు టెండర్లు ఖరారు అయినందున నిర్మాణాలు చేపట్టాలన్నారు. జిల్లాలోని బాల్కొండ, నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఆర్అండ్‌బీ అధికారులు త్వరగా పనులు చేపట్టాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు ఇసుక సమస్య లేదని ఆమె తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్షాసమావేశంలో బోధన్ సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, ఎస్ఈ చక్రవర్తి, ఈఈలు రమేష్, శ్రీనివాస్‌చౌదరి, జలేందర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.



సింహరాశి:(జూలై24-ఆగస్టు23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నలిగిపోతున్న నాలుగో సింహం!

● కామారెడ్డి జిల్లాలో సిబ్బంది లేక పోలీసుల ఇబ్బంది ● జనాభాకు అనుగుణంగా జరగని నియామకం ● అదనపు బాధ్యతలతో అవస్థలు

కామారెడ్డి: కనిపించే మూడు సింహాలు నీతి, న్యాయం, ధర్మానికి ప్రతి రూపాలతై.. కనిపించని నాలుగో సింహమే పోలీసు. విధి నిర్వహణలో అదనపు బాధ్యతలు, రాజకీయ ఒత్తిళ్లతో నాలుగో సింహం నలిగిపోతోంది. శాంతిభద్రతల పరిరక్షణ.. అక్రమ దందాల నిర్మూలన.. సరిపడా సిబ్బంది లేక అదనపు బాధ్యతలు జనాభాకు అనుగుణంగా జరగని నియామకాలు, రాజకీయ ఒత్తిళ్లు వెరసి సతమతమవుతోంది. శాంతి భద్రత పరిరక్షణతో పాటు అక్రమ దందాలు, వ్యాపారాలు అరికట్టాలని, అక్రమాలకు పాల్పడే వారిని ఎవరినీ వదిలి పెట్టవద్దని ఇటీవల సమావేశంలో సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. గుట్కా, అంబర్, గంజాయి, పేకాట, వ్యభిచారం, కల్తీ మద్యం, ఆహార పదార్థాల కల్తీ, కలప స్మగ్లింగ్, కల్తీ విత్తనాలు అరికట్టాలని సూచించారు. ఈ నేపథ్యంలో పోలీసులు అక్రమదందాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఎంతటి వారైన వదిలి పెట్టకుండా కేసుల నమోదుకు వెనుకాడడం లేదు. కానీ జిల్లాలో సరిపడా పోలీసు సిబ్బంది లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో వైపు జిల్లాలో జరుగుతున్న అక్రమ దందాలకు కొందరు ప్రజాప్రతినిధుల అండదండలు ఉండడంతో పోలీసు అధికారులకు తలనొప్పిగా మారింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అక్రమార్కులపై పోలీసులు పంజా విసురుతుండగా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు వారిపై లేనిపోని నిందారోపణలు మోపుతూ సీఎంకు ఫిర్యాదు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. జిల్లాలో జరుగుతున్న అక్రమాల్లో కొందరు రాజకీయ నాయకుల హస్తం ఉండడంతో విధి నిర్వహణలో తీవ్రంగా నలిగిపోతున్నామంటూ ఓ పోలీసు అధికారి వ్యాఖ్యానించడం గమనార్హం.

కామారెడ్డి జిల్లాలో సిబ్బంది కొరత..

2011 జనాభా లెక్కల ప్రకారం కామారెడ్డి జిల్లా జనాభా 8,49,003 ఉంది. ఇందులో పురుషులు 4,19,002 మంది, మహిళలు 4,30,001 మంది ఉన్నారు. ప్రజల రక్షణ నిమిత్తం జిల్లా వ్యాప్తంగా 23 పోలీసు స్టేషన్లు ఉన్నాయి. సివిల్ పోలీసులు ఒక ఎస్పీ, ఏఆర్ సిబ్బందిని కలుపుకొని 1,013 మంది ఉన్నారు. హోంగార్డ్స్ 233 మంది ఉన్నారు. పోలీసు నిబంధనల ప్రకారం ప్రతీ 100 మందికి ఒక పోలీసు ఉండాలి. కాని జిల్లాలో అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. నిబంధనల ప్రకారం జిల్లాలో 8,400 మంది పోలీసు సిబ్బంది ఉండాలి. కానీ 1,013 మంది మాత్రమే ఉన్నారు. ఇంకా 7,387 మంది అవసరం ఉన్నారు. వంద మందికి ఒక పోలీసు పని చేయాల్సి ఉండగా 849 మందికి ఒక పోలీసులు జిల్లాలో పని చేస్తున్నారు. ఒక జనాభాలో సగం ఉన్న మహిళల రక్షణకు ఉన్న మహిళ పోలీసుల సంఖ్య చూస్తే మాత్రం ఆశ్చర్యం కలుగక మానదు. జిల్లాలో ఒక మహిళా పోలీసు స్టేషన్ కూడా లేదు. మహిళ ఏఎస్సైలు ఒకరు, హెడ్ కానిస్టేబుల్స్ 6, కానిస్టేబుళ్లు 21, మహిళా హోంగార్డులు 21 మంది విధులు నిర్వరిస్తున్నారు. జిల్లాలో 665 మంది పోలీస్ సిబ్బంది ఉండాల్సి ఉండగా 525 మంది ఉన్నారు. రిజర్వు విభాగంలో 299 మంది ఉండాల్సి ఉండగా 235 మంది ఉన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ జిల్లాలోనే లేదు.

అదనపు బాధ్యతలతో ఇబ్బందులు..

పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలు, ధర్నాలు, రాస్తారోకోలు, ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి, కోర్టు డ్యూటీ, రాత్రి పెట్రోలింగ్ వంటి విధులకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో పోలీసులు ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. గుడుంబా, గుట్కా, అక్రమ కలప, కల్తీ విత్తనాలు, నిత్యావసర వస్తువుల కల్తీ, బెల్ట్‌షాపుల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు ఉన్నా పోలీసు శాఖకు అప్పగించడంతో అవస్థలు పడుతున్నారు. పైగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఒకటే పోలీసు స్టేషన్ ఉంది. ఇక్కడ టూ టౌన్ ఏర్పాటుకు పలుమార్లు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకుండాపోయింది.

నాయకుల జోక్యం..

ఇటీవల జిల్లాలోని దాదాపుగా అన్ని పోలీస్ స్టేషన్లలో అధికార పార్టీ నాయకులు, అనుచరుల కేసులు, పంచాయతీలపై స్థానిక అధికారులపై ఒత్తిడి చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ప్రతీ కేసులో నాయకుల జోక్యం పెరుగుతోంది. ఉన్నతాధికారుల నుంచి పని ఒత్తిడి కూడా పెరుగుతోంది. స్థానిక నాయకులు చెప్పినట్లు వినని పోలీసు అధికారులపై కొందరు అధికార పార్టీ నాయకులు ముఖ్యమంత్రికి ఫిర్యాదులు చేసిన సంఘటనలున్నాయి. ఎల్లారెడ్డి డివిజన్‌లోని ఓ ఉన్నతాధికారిపై స్థానిక అధికారులు మంత్రి హరీశ్‌రావుకు ఫిర్యాదు చేయడం పోలీసు శాఖలో చర్చనీయాంశమైంది. ఇదే డివిజన్ పరిదిలోని ఓ ఎస్సై బెల్ట్ షాపుల యాజమానుల నుంచి మామూళ్ల కోసం ఒత్తిడి చేశారని ఫిర్యాదు మేరకు అతనిని వీఆర్‌కి పంపించారు.

కామారెడ్డి జిల్లా పోలీసు సిబ్బంది వివరాలు

	డీఎస్పీలు	సీఐలు	ఎస్సైలు	ఏఎస్సైలు	హెచ్‌సీలు	కానిస్టేబుళ్లు	మొత్తం
ఉండాల్సిన సిబ్బంది..	03	08	43	43	91	477	665
ఉన్నవారు..	02	06	35	42	87	352	524

ఏఆర్ పోలీసుల వివరాలు..

	ఆర్ఐలు	ఆర్ఎస్సైలు	ఏఆర్ఎస్సైలు	ఏఆర్‌హెచ్‌సీలు	ఏఆర్‌పీసీలు	మొత్తం
ఉండాల్సిన సిబ్బంది..	02	06	17	51	223	299
ఉన్నవారు..	01	04	17	51	162	235

మహిళా పోలీసులు	ఏఎస్సై	హెచ్‌సీ	పీసీలు	హోంగార్డులు	మొత్తం
	01	06	21	21	49

సిబ్బంది కొరత వాస్తవమే..

- శ్వేత, ఎస్పీ, కామారెడ్డి జిల్లా



కామారెడ్డి జిల్లాలో పోలీస్ సిబ్బంది కొరత వాస్తవమే. ఉన్నతాధికారులకు సిబ్బంది కొరతపై నివేదిక అందజేశాం. పోలీస్ శాఖలో పనిచేస్తున్న అందరికి పని ఒత్తిడి సహజమే. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు ఉండవు. సిన్సియారిటీయే పోలీసుల నైజం. జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసింగ్ నడుస్తోంది. ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా వచ్చి చెప్పవచ్చు.

ఆర్టీసీ కార్మికులు విల విల!

● అధికారుల వేధింపులు తాళలేక ఆందోళన బాట పట్టిన కార్మికులు

కామారెడ్డి: అధికారుల ఏకపక్ష విధానం, ఒకే యూనియన్‌కు వంతపాడుతూ మిగిలిన యూనియన్ల వారిపై వేధింపులకు పాల్పడుతున్నారని కామారెడ్డి ఆర్టీసీ డిపోలోని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆరోపిస్తున్నారు. కనీస వేతనాలు ఇవ్వకుండా అదనపు పని భారాన్ని మోపుతున్నారని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు ఆరోపిస్తున్నారు. వంతపడుతున్న అధికారుల తీరును నిరసిస్తూ 1 నుంచి కామారెడ్డి ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. కామారెడ్డి ఆర్టీసీ డిపోలో 98 ఆర్టీసీ బస్సులు, 27 అద్దె బస్సులు ఉన్నాయి. 700ల మంది కార్మికులు కామారెడ్డి డిపోలో పని చేస్తున్నారు. 20 మంది డ్రైవర్లు తక్కువగా ఉన్నారు. కొత్తగా రిక్రూట్‌మెంట్ లేనందున ఉన్న కార్మికులచే కార్మికులతో డబుల్ డ్యూటీలు చేయాలని యాజమాన్యం కార్మికులను ఆదేశిస్తుంది. దీంతో కార్మికులు యాజమాన్యం ఆదేశాల మేరకు డబుల్ డ్యూటీలను కొంత మంది డ్రైవర్లు నిర్వహిస్తున్నారు. డబుల్ డ్యూటీకి వెళ్లిన డ్రైవర్‌కు కేవలం రూ.425లు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంటున్నారు. కనీస వేతనంగా కండక్టర్‌కు రోజుకు రూ. 600లు, డ్రైవర్‌కు రూ.661లు ఇవ్వాల్సి ఉండగా యాజమాన్యం ఎంటీడబ్ల్యూ యాక్ట్ 1961 సెక్షన్ 13 ప్రకారం కార్మికులకు రోజుకు ఎనిమిది గంటలు మించి పని చేసిన ప్రతీ గంటకు రెట్టింపు వేతనం చెల్లించాలని స్పష్టంగా పేర్కొన్నా.. వాటిని యాజమాన్యం పట్టించుకోవడం లేదు. 30 మార్చి 1999 నాడు ఆర్టీసీ యాజమాన్యమే జారీ చేసిన సర్క్యూలర్ ప్రకారం డబుల్ డ్యూటీకి వెళ్లిన కార్మికుడికి గంటకు వంద రూపాయల చొప్పున అడ్వాన్స్ ఇచ్చి ఓటీ క్లెయిమ్ చేసుకునే అవకాశం ఇచ్చింది. కానీ యాజమాన్యం నష్టాల సాకుతో కార్మికులను కష్టాలకు గురి చేస్తూ ఘోరంగా దోపిడీకి పాల్పడుతున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. జూనియర్ నుంచి సీనియర్ డ్రైవర్‌కు రోజుకు రూ.660ల నుంచి రూ.1500ల వరకు వేతనం పడే కార్మికుడు కనీసం రోజు వారి వేతనమైన రెట్టింపు ఇవ్వకుండా లేబర్ అడ్డా మహిళా కూలీకి ఇచ్చే డబ్బును మాత్రమే ఆర్టీసీ డబుల్ డ్యూటీ నిర్వహించే డ్రైవర్‌కు ఇవ్వడం సిగ్గుచేటు అని కార్మికులు వాపోతున్నారు.

ఎవరినీ వేధించడం లేదు..



- జనార్దన్, ఆర్టీసీ డిపో మేనేజర్, కామారెడ్డి

ఎవరినీ వేదించడం లేదు. అందరికీ సమాన డ్యూటీనే వేస్తున్నాం. కార్మికుల ఆరోపణలలో వాస్తవం లేదు. తప్పుడు ఆరోపణలు తమపై చేయడం తగదు. యూనియన్లు ముఖ్యం కాదు, ఆర్టీసీ సంస్థ అభివృద్ధే ముఖ్యంగా భావించి సిబ్బంది విధులు నిర్వహించాలి.

వంతపాడుతున్న డీఎం, అసిస్టెంట్ మేనేజర్

కామారెడ్డి ఆర్టీసీ డిపో డీఎంతో పాటు అసిస్టెంట్ మేనేజర్‌లు ఒకే యూనియన్‌కు వంతపడుతూ మిగత కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు ఆరోపిస్తున్నారు.

ఆటోలో గర్భిణి ప్రసవం

● స్కానింగ్ కోసం బయటకు పంపిన నిజామాబాద్ జిల్లా ఆసుపత్రి వైద్యులు
● స్కానింగ్ చేయించుకొని వస్తూ ఆటోలో ప్రసవించిన మహిళ

పెద్దబజార్: నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి ప్రసవం కోసం వచ్చిన ఓ గర్భిణినిని ఆసుపత్రి వైద్యులు స్కానింగ్ కోసం బయటకు పంపగా ఆమె స్కానింగ్ చేయించుకొని వస్తూ ఆటోలోనే ప్రసవించిన ఘటన గురువారం చోటుచేసుకుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలానికి చెందిన ఆశాతాయి అనే గర్భిణి ప్రసవం కోసం నిజామాబాద్ జిల్లా కేంద్ర ఆసుపత్రికి వచ్చింది. ఆ సమయంలో ఆసుపత్రిలో స్కానింగ్ తీసే రేడియోలజీ వైద్యులు లేకపోవడంతో ఆమెను బయటకు వెళ్లి స్కానింగ్ చేయించుకొని రావాలని గైనకాలజీ వైద్యులు పంపించారు. ఆమె స్కానింగ్ చేయించుకొని తిరిగి వస్తుండగా పురిటి నొప్పులు ఎక్కువై ఆసుపత్రి ఆవరణలో ఆటోలోనే ప్రసవించి మగ బిడ్డకు జన్మనిచ్చింది.

నిజామాబాద్ జిల్లా కేంద్ర ఆసుపత్రిని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించారు. దాదాపు అన్ని రకాల పరికరాలను సైతం సమకూర్చారు. కానీ, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల గర్భిణులతో పాటు ఇతర వ్యాధుల చికిత్స కోసం వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని రోజులుగా స్కానింగ్ విభాగంలో రేడియోలజీ వైద్యులు, సిబ్బంది లేరు. తాత్కాలికంగా కొంతమందిని నియమించినా వారు సమయపాలన పాటించడం లేదు. ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకే అందుబాటులో ఉండి కేవలం 30మందినే స్కానింగ్ చేసి వెళ్తున్నారు. మిగతా మందిని ప్రైవేటు సెంటర్లకు పంపిస్తున్నారు. ఈ మహిళను కూడా మధ్యాహ్నం సమయంలో ప్రైవేటు స్కానింగ్ సెంటర్‌కు పంపించారు. మహిళకు నొప్పులు వస్తున్నా కిలో మీటరు దూరంలో ఉన్న స్కానింగ్ సెంటర్‌కు పంపడంతో ఆటోలో నొప్పులు ఎక్కువయ్యాయి. తిరిగి వస్తుండగా ఆసుపత్రి ఆవరణలో ఆటోలోనే ప్రసవించింది. ప్రతీనెలా లక్షల రూపాయల బడ్జెట్ ఆసుపత్రికి వస్తున్నా అవసరమైన టెస్ట్‌లకు మాత్రం బయటకి పంపిస్తున్నారు. పూర్తిస్థాయి సిబ్బందిని మాత్రం నియమించడం లేదు. రేడియోలజీ విభాగంలో ఉన్న ఒక్క వైద్యున్ని కూడా నెలక్రితం రిలీవ్ చేశారు. బదిలీపై ఆయన వెళ్లిపోయారు. కొత్త వైద్యుడు వచ్చేంతవరకు బదిలీని నిలిపివేసే అవకాశం ఉన్నా అధికారులు పట్టించుకోలేదు. స్కానింగ్ లేక నిత్యం వచ్చే వందలాది మంది రోగులు, గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రి వైద్యులు మాత్రం బయటకి వెళ్లాలని కోరుతున్నారు. వారే స్కానింగ్ సెంటర్ల పేర్లు రాసి పంపిస్తున్నారు. స్కానింగ్‌కు 200ల రూపాయలు ఆసుపత్రి నుంచే ఇచ్చారని గర్భిణి బంధువులు తెలిపారు. బయటకి పంపడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఆసుపత్రి ఆవరణలో చేస్తే ఇబ్బందులు ఉండవని వారు తెలిపారు. రోగుల కోసం తప్పనిసరిగా స్కానింగ్ సెంటర్ 24గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని వారు కోరారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములును 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. రేడియోలజీ వైద్యులు, సిబ్బంది కావాలని ప్రభుత్వానికి నివేదించామని, కలెక్టర్‌ను సైతం కోరామని కానీ ఇప్పటి వరకు భర్తీ చేయలేదని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.


శిశువు, (ఇన్‌సెట్లో) బాలింత ఆశాతాయి

నేడు కామారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అంత్యక్రియలు

● అధికార లాంఛనాలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు ● నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్

కామారెడ్డి: నియోజకవర్గ మొట్టమొదటి ఎమ్మెల్యే జీడిపల్లి విఠల్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో ఆయన చిన్నకుమారుని ఇంట్లో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న విఠల్‌రెడ్డి హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఆయన మృతదేహాన్ని బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి కామారెడ్డికి తరలించారు. సిరిసిల్లా రోడ్డులోని ఆయన స్వగృహంలో విఠల్‌రెడ్డి పార్థివ దేహాన్ని గురువారం ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్, రాష్ట్ర ఫుడ్‌కమిషన్ చైర్మన్ తిర్మల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్‌రావులు సందర్శించి ఆయన భౌతికాయం పై పుష్పగుచ్ఛాన్ని పెట్టి సంతాపం వ్యక్తం చేశారు. కామారెడ్డి బార్ అసోసియేషన్ ప్రతినిధులు విధులను బహిష్కరించి సీనియర్ న్యాయవాదిగా, మాజీ ఎమ్మెల్యేగా సేవలు అందించడంతో విఠల్‌రెడ్డికి రెండు నిమిషాలు బార్ అసోసియేషన్‌లో మౌనం పాటించి అనంతరం సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ రచయితల సంఘం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కామారెడ్డి ఓరియంటల్ పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు విఠల్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన స్వగ్రామమైన మాచారెడ్డి మండలం పరిదిపేట గ్రామం నుంచి పెద్ద ఎత్తున గ్రామస్థులు కామారెడ్డికి తరలివచ్చి ఆయనకు నివాళులు అర్పించారు.


భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న విప్

● నేడు అంత్యక్రియలు

కామారెడ్డి నియోజకవర్గం మొట్ట మొదటి ఎమ్మెల్యేగా గెలిచిన జీడిపల్లి విఠల్‌రెడ్డి అంత్యక్రియలు శుక్రవారం 11గంటలకు నేతాజీ కాలనీలోని భూపుత్రమ్మ కల్యాణ మండపం సమీపంలో నిర్వహించనున్నారు. ఆయన అంత్యక్రియలను ప్రభుత్వం అధికార లాంచనాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వారందరికి వివాహాలు జరిగాయి. విఠల్‌రెడ్డి మొన్నటి వరకు కామారెడ్డిలోనే ఆయన స్వగృహంలో ఉన్నారు. అస్వస్థతకు గురి కావడంతో ఆయన చిన్న కుమారుడు హైదరాబాద్‌కు తీసుకెళ్లి చికిత్సలు చేయించారు. చికిత్స చేయించుకుంటూ బుధవారం హైదరాబాద్‌లోనే ఆయన చిన్న కుమారుని ఇంట్లో మృతి చెందాడు.

సంగమేశ్వర కాలనీలో మంత్రి పోచారం పర్యటన

బాన్సువాడ: పట్టణంలోని సంగమేశ్వర కాలనీలో గురువారం సాయంత్రం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆకస్మికంగా సుడిగాలి పర్యటన చేపట్టారు కాలనీలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో రోడ్డు, డ్రైనేజీలు అస్తవ్యస్థంగా ఉన్నాయని విద్యుత్ దీపాలు లేకపోవడంతో రాత్రివేళలో ప్రజలు ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుందని మంత్రి పోచారం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంత్రి పోచారం అక్కడే ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులకు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కాలనీలలో ఎక్కడిసమస్యలు అక్కడే ఉండడంపై అధికారులపై మంత్రి పోచారం మండిపడ్డారు. తక్షణమే సంగమేశ్వర కాలనీ మెటల్ రోడ్లతోపాటు , విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు, నాయకులకు ఆదే శించారు. సంగమేశ్వర కాలనీని అన్ని హంగులతో తీర్చి దిద్దుతామని, కాలనీవాసులు సహకరించాలని ఆయన కోరారు. పట్టణంలో సుందరీకరణ కోరకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ప్రజలంత స్వచ్ఛబాన్సువాడ కొరకు సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హన్మంత్ షిండే తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

● రోడ్లు, భవనాల పనులను పూర్తి చేయాలి: కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి: జిల్లాలో పంచాయతీరాజ్‌శాఖ, ఆర్ అండ్‌బీశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాల పనులను వెంటనే చేపట్టాలని ఆయా శాఖల అధికారులతో గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సత్యనారాయణ నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదేశించారు. రోడ్లపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సముదాయ భవన నిర్మాణానికి రూ.3,500ల కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఆ పనులు వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అదేశించారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహం నాలుగు సూట్లతో నిర్మాణం పనులు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మాణానికి నాలుగు కోట్లు మంజూరు కాగా మూడు కోట్లతో అభివృద్ధి దశలో ఉన్నాయన్నారు. న్యాయశాఖ భవనాలు రూ.38.40 లక్షలతో నిర్మాణం పూర్తిచేయబడిందని తెలిపారు. 44వ జాతీయ రహదారి దోమకొండ బైపాస్ చౌరస్తా నుంచి తుజాల్‌పూర్ వరకు బీటీ రోడ్డు వేయడం కోసం నిధులు మంజూరైనట్లు తెలిపారు. దోమకొండ నుంచి తుజాల్‌పూర్ వరకు పనులు పూర్తయినట్లు పంచాయతీరాజ్ శాఖ అధికారులు తెలిపారు. తక్కడపల్లి నుంచి జుక్కల్ వరకు 29కల్వర్టు పనులు, అన్నసాగర్ నుంచి పిట్లం వరకు మేనూర్ నుంచి డొంగ్లీ, బిచ్కుంద నుంచి డొంగ్లీ వరకు, మద్యలచెరువు నుంచి పిట్లం వరకు, గాంధారి నుంచి చద్మల్ వరకు బీటీ రోడ్డు పనులు, కాల్వర్టు పనులు కొనసాగుతున్నాయని, మరికొన్ని చోట్ల పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో ఆర్‌అండ్‌బి ఈఈ అంజయ్య, డిప్యూటీ ఈఈ జాలిగామ శ్రీనివాస్, బిచ్కుంద డిప్యూటీ ఈఈ కిషన్, ఎల్లారెడ్డి డిప్యూటీ ఈఈ మోహన్, పంచాయతీ రాజ్ కామారెడ్డి ఈఈ సిద్దిరాములు, బాన్సువాడ ఈఈ తిరుపతి, మున్సిపల్ ఏఈ జగన్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారంతోనే బంగారు తెలంగాణ..

రాజంపేట/మాచారెడ్డి: రాజంపేట మండలంలోని ఆర్గొండ పరిదిలో గల సూర్యోదయ సోలార్ ప్రై.లిమిటెడ్ కంపెనీలో గురువారం కలెక్టర్ సత్యనారాయణ హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంతోనే బంగారు తెలంగాణ సాధ్యమని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రైవేటీతర సంస్థలలో హరితహారం కార్య క్రమం చెపట్టడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 65శాతం హరితహారం పూర్తయిందని ఆయన తెలిపారు. మాచారెడ్డి మండలంలోని భవానిపేట్ పరిదిలోని శివపార్వతి ఇండస్ట్రీట్ అవరణలో నిర్వహించిన హరితహారంలో కలెక్టర్ పాల్గొన్నారు

'ఆంధ్రజ్యోతి' విజిట్



పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలతో పేరుకుపోయిన దృశ్యం

ఈ ప్రభుత్వ బడిలో..
పిల్లలు భద్రమేనా?

- అటవీ ప్రాంతాన్ని తలపిస్తున్న సదాశివనగర్ హరిజనవాడ పాఠశాల పరిసరాలు
- పాఠశాల ఆవరణ అంతా మురికినీరు, ముళ్లపొదలు, పిచ్చిమొక్కలతో భయానకంగా మారిన వైనం..

సదాశివనగర్ రూరల్ : కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని పరిస్థితులను చూస్తే విద్యార్థులకే కాక చూసే ప్రతీ ఒక్కరికి భయం ఏర్పడుతుంది. ముగ్గురు ఉపాధ్యాయులు, 25 మంది విద్యార్థులతో కొనసాగుతున్న హరిజనవాడ పాఠశాల చుట్టూ ముళ్లపొదలు, మురికి కాలువలు ఉండడంతో ఈగలు, దోమలు, పురుగులు పాఠశాలలోకి చేరి విద్యార్థులను తీవ్ర అనారోగ్యానికి గురి చేస్తున్నప్పటికీ పరిస్థితిని గమనించి చక్కదిద్దే చర్యలు చేపట్టే నాథుడు లేక ఇదే పరిస్థితి మండలంలోని అన్ని పాఠశాలల్లో కొనసాగుతోంది. ప్రభుత్వం గురుకుల పాఠశాలలు ప్రారంభించడంతో 5వ తరగతిలో ఉన్న పది మంది విద్యార్థుల్లో ఐదుగురు విద్యార్థులు గురుకులాలకు ఎంపిక కావడంతో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి ప్రాథమిక పాఠశాలలు మరుగున పడిపోయే ప్రమాదం ఉందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు నిధులు లేక, గ్రామస్థులు,. విద్యాధికారులు పట్టించుకోకపోవడంతో పాఠశాలల్లో అపరిశుభ్రత పేరుకుపోయి విద్యార్థులకు తీవ్రఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందించినప్పటికీ విద్యార్థులు ప్లేట్లు, చేతులు కడుక్కోవడానికి వెళ్తున్న వాటర్ ట్యాంకు చుట్టూ పోదలు, మురికి పేరుకుపోవడంతో విద్యార్థులకు అందించే భోజనం అనారోగ్యం తెచ్చిపెడుతోంది. పాఠశాల పక్కనే గ్రామం పై భాగం నుంచి నిర్మించిన మురుగు కాలువ పాఠశాల ప్రాంతంలో వదిలివేయడంతో పాఠశాల చుట్టూ దుర్గంధం వెదజల్లడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల కోసం నిర్మించిన మరుగుదోడ్లు పూర్తిగా ముళ్లపొదలతో, పిచ్చిమొక్కలతో అవరించి ఉండడంతో విద్యార్థులు మలవిసర్జనకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఆ ప్రాంతంలో పాములు, ఎలుకలు సంచరించడంతో విద్యార్థులకు ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం కేజీ టూ పీజీ ఉచిత విద్య అంటూ అంగులర్భాటాలతో గురుకులాలను ఏర్పాటు చేస్తూ ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా నిర్వీర్యం చేయడం ఏ మాత్రం సరికాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రాథమిక పాఠశాలలను చక్కబెట్టి విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేస్తే గ్రామాల్లోనే విద్యార్థులకు మంచి విద్య అందే అవకాశం ఉంది. ప్రభుత్వం ఇప్పటికైనా మరుగున పడిపోతున్న ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసి విద్యార్థులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ముళ్ల పొదల మధ్య మరుగుదొడ్లు



కుట్టు శిక్షణతో..
జీవనోపాధి!

- బిచ్కుందలో కుట్టు మిషన్ శిక్షణతో ఉపాధి పొందుతున్న మహిళలు
- యువతులను ఆకట్టుకునేలా కొత్త డిజైన్ డ్రెస్‌ల తయారీ

ఉపాధి



బిచ్కుంద : కుట్టు మిషన్‌ల బట్టల శిక్షణ కేంద్రాల ద్వారా ఉపాధి పొందుతున్న ఎందరో మహిళా మణులు, నేటి తరం యువతులు అభిరుచులకు అనుగునంగా రెడీమెడ్, డిజైన్ డ్రెస్‌లకు ధీటుగా కుట్టుమిషన్ దుకాణాలలో ఈ తరం యువతకులకు నచ్చే విధంగా కొత్త, కొత్త డిజైన్‌లతో డ్రెస్‌లను తయారీ చేయడం జరుగుతోంది. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో ఒకరితో మొదలైన మహిళల డ్రెస్‌ల కుట్టు మిషన్‌ల శిక్షణ కేంద్రం ఇప్పుడు పదిహేను కుట్టు మిషన్‌ల శిక్షణ కేంద్రాలు ఏర్పడ్డాయి. కుట్టు మిషన్ శిక్షణ దుకాణాలు ఏర్పటు చేసుకున్న మహిళలు ఎందరో నేటి తరం యువతులకు తాం నేర్చుకున్న బట్టలు కుట్టే కళలను నేర్పించడం జరుగుతుంది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కుటుంభ పోషణలో తాము నేర్చుకున్న బట్టలు కుట్టి దుకాణాల ఏర్పాటుతో ఎంతో కోంత సంపాధించిన డబ్బుల కుటుంభ అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుంది. కుట్టు మిషన్ శిక్షణ కేంద్ర నిర్వాహాకులు అంటున్నారు. ఈ శిక్షణ కేంద్రాలకు వచ్చిన యువతులకు పంజాబి, ఫ్లర్క్, గౌనులు, జాకెట్లు పలు రకాల డిజైన్‌లతో బట్టలు కుట్టె శిక్షణ రేర్పించడం జరుగుతుంది. తమ కాళ్లపై తాం నిలపడేందుకు భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. ఎంతో మంది యువతులు బట్టలు కుట్టి శిక్షణకై ఆసక్తి కనబర్చుతున్నారు. మహిళల డ్రెస్‌ల తయారి కోసం ఒకరిని మించి మరోక్కరు పోటీ పడుతు కొత్త కొత్త డిజైన్‌లతో మహిళల డ్రెస్‌లు కుట్టడం జరుగుతోంది. మహిళలు స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న కుట్టు మిషన్ బట్టలు కుట్టి కళను ముందుతరం యువతులకు నేర్పించడం, యువతులు సైతం ఆసక్తి కనబర్చడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోక్క కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలలో సంవత్సరానికి ఇరవై నుండి ముప్పై మంది వరకు యువతులకు పలు రకాల డిజైన్‌లతో బట్టలు కుట్టి శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. నిర్వాహాకులు తెలిపారు. కుట్టు మిషన్ల దుకాణాల ఏర్పాటుతో ఉపాధి పొందుతున్న మహిళలకు ప్రభుత్వ పరంగా సబ్సిడీని అందిస్తే మరింత కొత్త యువతులకు నేర్పించి, వారికి జీవనోపాధి కల్పించే అవకాశం కల్గుతుందని టేలర్ల నిర్వాహాకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



యువతులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

స్వయం ఉపాధి కోసం నేర్చుకుంటున్నా..



బట్టలు కుట్టడం డ్రెస్‌ల తయారీ, భవిష్యత్తులో స్వయం ఉపాధి కోసం ఉయోగపడుతుంది. కుట్టుమిషన్ శిక్షణ నేర్చుకోవడానికి రావడం జరుగుతోంది. నిర్వాహాకలు అన్ని రకాల డ్రెస్‌లు తయారీని నేర్పిస్తున్నారు.

-సవిత, శిక్షకురాలు

పలు రకాల డిజైన్‌లు నేర్పిస్తున్నాం..



పలు రకాల డిజైన్‌ల డ్రెస్‌లు తయారు చేయడానికి నేటి తరం యువతులకు శిక్షణ నిస్తు బట్టలు కుట్టే విధానాన్ని, మిషన్ కుట్టు ఎలా వేయాలో ఏవిధంగా కత్తిరించుకోవాలో ఆరు నెలలలో నేర్పించడం జరుగుతోంది.

-శోభ, కుట్టుశిక్షణ నిర్వాహాకురాలు

బజార్ కొత్తూర్ శివారులో ఉన్న డెలివరీ సిస్టర్న్

'ఆంధ్రజ్యోతి' పరిశీలన



రాజారాం ఎత్తిపోతలకు రాంరాం..!

- అసంపూర్తిగా గ్రావిటీ కెనాల్ సీసీ లైనింగ్ పనులు
- నీటి ప్రవాహానికి కోతకు గురవుతున్న కాల్వలు
- తరలించిన మిక్సర్ ప్లాంట్
- తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినా మారని దుస్థితి..
- గుత్ప లిఫ్ట్‌పై అధికారులు, ప్రజాప్రతినిధుల చిన్నచూపు

నందిపేట : నిజామాబాద్ జిల్లా నందిపేట మండలంలోని అర్గుల్ రాజారాం గుత్ప ఎత్తిపోతల పథకం గ్రావిటీ కెనాల్ సిమెంట్ లైనింగ్ పనులకు గ్రహణం పట్టింది. పథకం నిర్మించి ఏనిమిదేళ్ళు గడుస్తున్నా..కాల్వలు మాత్రం పూర్తి స్థాయి సిమెంట్ లైనింగ్‌కు నోచుకోవడం లేదు. దింతో నీటి ప్రవాహనికి కెనాల్ రెండు వైపుల కోతకు గురైతోంది. ఇలాగే జరిగితే కాల్వలకు గండిపడే ప్రమాదం ఉంది. పనుల కోసం నిర్మించిన మిక్సర్ ప్లాంటు, తెచ్చిన కంకర అన్నీ మాయమైపోయాయి. చేసిన పనులకు బిల్లులు రాక సదరు కాంట్రాక్టర్ మధ్యలోనే చేతులెత్తేశాడు. సుమారు రు.210 కోట్లతో నిర్మించి, 40 వేల ఎకరాలకు నీరందించే ఈ పథకంపై సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చిన్న చూపు చూడడంపై రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్గుల్ రాజారాం గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా 18.03.2008న అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజాశేఖర్ రెడ్డి నీటి విడుదల చేసి జాతికి అంకితం చేశారు. రైతు నాయకుల ఒత్తిడి మేరకు 2011లో సిమెంట్ లైనింగ్ పనులకు రు.6కోట్లు మంజూరు చేసింది ప్రభుత్వం. ధరలు పెరగడంతో రెండు పర్యాయాలు టెండర్లు పిలిచినా కంపెనీలు ముందుకు రాలేవు. మళ్ళీ ప్రభుత్వం రు.7కోట్లు మంజూరు చేసింది. తాడూరి బాలేశ్వర్‌రెడ్డి అండ్ కన్‌స్ట్రక్షన్ (టిబిఆర్) కంపెణీ పనులు దక్కించుకుంది. 2011 నవంబర్ నుంచి 2012 జూలై 31వ తేదీలోపు పనులు పూర్తి చేయాలి. వర్షాలతో వాతావరణం అనుకూలించక, ఖరీఫ్, రబీకి నీరు అందించడంతో సిమెంట్ లైనింగ్ పనులు ఆలస్యంగా మొదలైనాయి. రు.3 కోట్ల విలువచేసే పనులు చేస్తే అధికారులు మాత్రం రు.1.30కోట్లు మాత్రమే అప్పట్లో చెల్లించారు. మిగతా డబ్బుల విషయమై అధికారులను సంప్రదిస్తే బడ్జెట్ అయిపోయిందని చేతులెత్తేశారు. దీంతో సదరు కంపెణీ పనులను మధ్యలోనే నిలిపేసింది. సిమెంట్ లైనింగ్ కోసం ఏర్పాటు చేసిన మిక్సర్ ప్లాంటును కాంట్రాక్టర్ కొన్ని రోజుల క్రితం తరలించారు. కుప్పలు, తెప్పలుగా ఉన్నా కంకర, ఇసుక దొంతనానికి గురైనట్లు సమాచాం. ప్రస్తుతం వర్షాకాలం కనుక ఇప్పట్లో పనులు మొదలు చేసే ప్రసక్తి లేదని అధికారులు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, కొత్త ప్రభుత్వం పరిపాలిస్తున్నప్పటికి ఈ పథకంను పట్టించుకోక పోవడంపై రైతులు సర్వాత్రా విమర్శలు గుప్పిస్తున్నారు. ఇంతపెద్దపథకంను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడంపై రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

సిమెంట్ లైనింగ్ లేక ఉన్న గ్రావిటీ కెనాల్




కోతకు గురవుతున్న గ్రావిటీ కెనాల్



కల్తీలపై దాడులు సరే.. చర్యలేవీ?

- మొక్కుబడి దాడులతో సరిపెడుతున్నపోలీసులు
- కల్తీలను గుర్తించేదెలా.. శిక్షణ, అవగాహన కరువు

జర దేఖో



బోధన్ : కల్తీల పట్ల కఠినంగా వ్యవహ రించాలని, కల్తీ జరుపాలంటే భయపడే విధంగా చర్యలు ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అధికార యంత్రాంగానికి ఆదేశాలు ఇవ్వడంతోపాటు కల్తీలపై దాడులు చేయాల ని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడంతో క్షేత్రస్థా యిలో కదలికలు మొదలయ్యాయి. మండలా ల వారిగా పోలీసుశాఖ సిబ్బంది కల్తీలపై దాడులకు సిద్ధమయ్యారు. అయితే ఈ దాడులు మొక్కుబడి అని క్షేత్రస్థాయిలో స్పష్టమవుతోంది. కల్తీలపై దాడులు సరే చర్యలు ఏవీ అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాలతో మొక్కుబడిగా దాడులు చేసి ఫొటోలు తీయడం వాటిని ఉన్నతాధికారులు పంపి మమ అన్నట్లుగా ముగించడం తంతుగా మారింది. కల్తీలను గుర్తించడంలో పోలీసులకు ఎలాంటి అవగాహన లేకుండాపోయింది. వస్తువుల కల్తీలను గుర్తించాలంటే ఏఏ వస్తువులలో ఎలాంటి కల్తీలు ఉంటాయి? కల్తీలకు ఆస్కారం ఎలా ఉంటుంది? అన్న అవగాహన దాడులు జరిపే అధికారులకు ఉండాలి. దీనితో పాటు కల్తీలను గుర్తించాలంటే సంబంధిత అధికారులకు శిక్షణ సైతం ఇవ్వాలి. కానీ ఇవేవి లేకుండా మొక్కుబడిగా పోలీసులు కల్తీల గుర్తింపు అంటూ దాడులు చేయడం అలా వెళ్లి ఇలా రావడం పరిపాటిగా మారింది. అన్ని మండలాల్లోనూ కల్తీలపై దాడుల తంతు ఇదే విధంగా కొనసాగుతుంది. కిరాణ వస్తువులు మొదలుకుని, ఉప్పులు, పప్పులు, నూనెలు, ఆటో మొబైల్‌షాపులలో ఆయిల్స్ ఇలా గృహ అవసరాల వస్తువులు, తినుబండరాలు, వాహనాల విడి వస్తువులు, యంత్ర పరికరాలు, ఇంజనాయిల్, లూబ్రికెంట్స్, ఇలా అన్ని వస్తువులు మార్కెట్లో కల్తీల రూపంలోనే విక్రయాలు జరుగుతున్నాయి. ప్రముఖ కంపెనీల పేర్లను అడ్డుగా పెట్టి అసలు వస్తువులను విక్రయించకుండా కల్తీ వస్తువులనే విక్రయాలు జరుపుతున్నారు. కాని కల్తీలపై దాడులు, గుర్తింపు ప్రక్రియ క్షేత్రస్థాయిలో పకడ్బందీగా సాగడంలేదు. వివిధ మండలాల్లో పోలీసుశాఖ అధికారులు ఒకటి, రెండు మొక్కుబడి దాడులు ,చేయడం ఆ తర్వాత దాడుల తంతును ముగించడం కొనసాగుతుంది. మరోవైపు కల్తీల నియంత్రణ కోసం దాడులపర్వం మొదలవ్వగానే క్షేత్రస్థాయిలో అధికార పార్టీ నేతల హడావిడి మొదలవుతోంది. ఓ వైపు ప్రభుత్వం కల్తీ చేయాలంటేనే భయపడాలని, కల్తీల పట్ల కఠినంగా వ్యవహరించాలని, రాజకీయ జోక్యం ఉండకూడదని స్పష్టం చేస్తున్నప్పటికీ కల్తీలపై దాడుల విషయంలో అంతటా పోలీసులపై రాజకీయ ఒత్తిడి కొనసాగుతోంది. మిర్చి బండి మొదలుకుని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్, కిరాణషాపులపై చివరకుపాన్‌షాపుపై దాడి జరిగి న రాజకీయ నేతలు తమ పార్టీకి సంబంధించిన కార్యకర్తనే అంటూ కేసులు వద్దంటూ పోలీసులకు హితబోధ చేస్తున్నారు.

కల్తీల గుర్తింపునకు శిక్షణ, అవగాహన అవసరం..

తెలంగాణ ప్రభుత్వం కల్తీలపై ఉక్కుపాదం మోపేందుకు దాడులు జరుపాలని తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరు స్వాగతించాల్సిందే. కల్తీలతో జనం ప్రాణాలు విలవిలలాడుతున్నాయి. తాగునీరు మొదలుకుని ప్రతి వస్తువు కల్తీరూపంలోనే మార్కెట్లో లభిస్తుంది. ఈ క్రమంలో కల్తీల పట్ల దాడులు కొనసాగితేనే కల్తీలకు అడ్డుకట్టలు పడే ఆస్కారం ఉంది. అయితే మార్కెట్‌లో కల్తీలను గుర్తించాలంటే సరిపడ సిబ్బంది వివిధశాఖలకు లేరు. ఫుడ్ఇన్స్‌స్పెక్టర్లు డివిజన్‌కు ఒకరు ఉన్న సిబ్బంది కరువయ్యారు. ఈ నేపథ్యంలో ఆశాఖ అధికారులు, సిబ్బంది కల్తీలపై దాడులు చేయలేకపోతున్నారు. కల్తీలపై దాడులు జరిపేందుకు పోలీసులకు అధికారాలు ఇచ్చినప్పటికీ పోలీసులు ఏదీ కల్తీవస్తువో, ఏదీ అసలు వస్తువో గుర్తించలేకపోతున్నారు. కల్తీలపై దాడులు జరుపాలంటే కల్తీ వస్తువులు గుర్తించాలంటే మొదటగా పోలీసు సిబ్బందికి అవగాహన, శిక్షణ అవసరం. జిల్లాస్థాయిలో ఇలాంటి శిక్షణ, అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాల్సిఉంది. మొక్కుబడి దాడులు కాకుండా మండలాల వారిగా ప్రణాళిక ప్రకారం దాడులపర్వం చేపట్టాలి. కిరాణషాపులు మొదలుకుని పాన్‌షాపుల వరకు దాడులు కొనసాగితే కల్తీలకు అడ్డుకట్ట పడే ఆస్కారం ఉంది. ఫాస్ట్‌ఫుడ్‌సెంటర్లు, కిరాణషాపులు, హోటళ్లు, ప్రధానంగా కల్తీలకు అవకాశంఉన్న ప్రదేశాలు కావడంతో వీటిపై మొదటగా దాడులు కొనసాగితే కల్తీలకు బ్రేకులు పడే ఆస్కారం ఉంది. మరో వైపు కల్తీల దాడుల వ్యవహారంలో రాజకీయజోక్యం లేకుండా పోలీసులకు స్వేచ్ఛ ఇవ్వాల్సి ఉంది. ఇటీవల మొదటి విడతగా కిరాణషాపులు, ఫాస్ట్‌ఫుడ్‌సెంటర్లు, మిర్చిబండ్లు, హోటళ్లపై దాడులు కొనసాగిన చోట ఖాకీలపై రాజకీయ ఒత్తిళ్లు పెరిగాయి. ఈ నేపథ్యంలో కల్తీల పట్ల దాడులు చేయాలంటూ పోలీసులకు సైతం కత్తిమీద సాముగానే మారింది. ఓ వైపు కల్తీల గుర్తింపు ఇబ్బందికరంగా మారగా మరో వైపు రాజకీయ ఒత్తిళ్లు పోలీసులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుండటంతో కల్తీలపై దాడులు చేయాలంటేనే పోలీసుశాఖ అధికారులు, సిబ్బంది వెనక ముందవుతున్నారు. ఇప్పటి వరకు జిల్లా అంతటా దాడులు జరిగిన చోట వస్తువుల సీజ్ తప్ప కేసుల నమోదు మొక్కుబడిగానే మారింది. కల్తీ వస్తువులను గుర్తించేందుకు పరీక్షలకు పంపుతున్నామని చెబుతున్నప్పటికీ ఇది ఎంత వరకు నిజమో అంతుచిక్కడం లేదు.

క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణ వంశీ దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,8.45,8.45,9.30,12.15,12.45,4.00,7.00,7.15,10.15,10.30,10.45
PVR INORBIT MALL 10.10,1.35,4.10,7.35,10.45
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR CENTRAL MALL 10.10,12.45,4.20,7.15,10.50
PVR FROUM MALL 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX GVK 10.10,1.20,4.20,7.20,10.30
INOX M.P. Mall KACHIGUDA 10.00,3.50,6.50,10.00
BIG Cinemas AMEERPET 10.10,1.20,7.35,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis KUKATPALLY 10.00,4.20,7.20,10.40
Cinépolis CCPL - MALKAJGIRI 10.00,4.20,7.40,10.40
Cinépolis ATTAPUR 10.10,4.10,7.30,10.45
TIVOLI SECUNDERABAD సికింద్రాబాద్ - 10.40,1.40,4.30
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
MIRAJ CINEMAS 10.00,4.20,7.30,10.20
T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN CINE SQUARE UPPAL - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
ASIAN LAXMIKALA CINEPRIDE - 11.00,2.15,6.00,9.15
ASIAN GPR MULTIPLEX KUKATPALLY - 10.30,4.30,7.40,10.40
ASIAN CINEMAS - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA MOVIEPLEX - 10.30,4.25,7.20,10.30
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 11.00
BVK MULTIPLEX L.B.NAGAR విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH - చింతల్ 11.15,6.30
ASIAN CINEMAS - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
SVC CINEMAS ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2 CINEMAS ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగా ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరామా 70 ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినీమా ఎ/సి - నాగారం 11.30,2.30,6.30,9.30
మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎన్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ

వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా

శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మి ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి

కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారధి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర

పార్థసారధి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తాల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట

ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్పూర్

సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
శ్రీదేవి - నిజామాబాద్
తిరుమల ఎ/సి - నిర్మల్
వెంకటరమణ - నేరేడుచర్ల
లక్ష్మీశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
బృందావన్ - ఆర్మూర్

శ్రీనివాస - భీంగల్
ఆనంద్ - భూపాల్‌పల్లి
లక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి - శంకరంపేట్
నటరాజ్ - హుజురాబాద్
సాయికృష్ణ - పరిగి
సంతోష్ - రామయంపేట్
శివరామకృష్ణ - వేములవాడ
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు 70 ఎ/సి - చర్ల

అన్నపూర్ణ - ముల్కానూర్
మహేశ్వరి- రాయకల్
నటరాజ్ ఎ/సి - పరకాల
శాంభవి - ఖాజీపేట్
సత్యనారాయణ - మద్దూరు
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
లక్ష్మి - ఏటూరినాగారం
రాంరాజ్ - నర్సంపేట్
అన్నపూర్ణ - చేల్పూర్

సాయిరాం - పోచంపల్లి
రాఘవేంద్రా - మక్తాల్
మోహన్ - కెసముద్రం
సినీమ్యాక్స్ - జహీరాబాద్
వెంకట్రామ - మహబూబబాద్
హరిహర - జమ్మికుంట
భారతీయ - వర్ధన్నపేట
ముకుంద్ ఎ/సి - మేడ్చల్

RK Media - 7799777904

విజయవంతమైన 2వ వారం



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 4.45PM
PVR INORBIT MALL మాదాపూర్ - 10. 20PM
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 1.00PM
PVR CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 4.10PM
PVR FROUM MALL కూకట్‌పల్లి - 4.20,10.45PM
INOX GVK బంజారాహిల్స్ - 1.00,6.55
BIG Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ - 4.25PM
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.30PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 4.25PM
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 10.30PM
Cinépolis ATTAPUR ఎ/సి - అత్తాపూర్ 7.25PM
Cine Planet - కొంపల్లి 1.40,10.40
దిల్‌సుఖ్‌నగర్ - 11.00,7.50
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 1.45,4.40,10.35
ASIAN LAXMIKALA CINEPRIDE 11.15,2.30,6.15,9.15
ASIAN MULTIPLEX KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 1.50,7.20
ASIAN ATTAPUR - అత్తాపూర్ 1.40,10.15
ASIAN RADHIKA ఎ/సి - కాప్రా 1.45PM
MULTIPLEX BVK L.B.NAGAR ఎల్.బి.నగర్ - 4.45,10.45
ASIAN హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
S2 CINEMAS WARANGAL ఎస్2 సినిమాస్ - వరంగల్

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS **ప్రతిమ** 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్
SVC CINEMAS **కృష్ణ** కళామందిర్ 70 ఎంఎం ఎ/సి - జనగాం
SVC CINEMAS **శ్రీతిరుమల** 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
Dolby Atmos Sound System

వరంగల్
జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్ల
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
తిరుమల ఎ/సి - ఉట్నూరు

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి

నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి రాంనగర్

మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి
శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంత - చేవెళ్ళ

రాయచూర్
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



INDRA CINEMAS **రామకృష్ణ**
70 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15

వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15
తారకరామా - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
శ్రీమయూరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 9.00,11.45, 12.00,2.30,2.45, 5.15,5.30,8.00,8.15,11.00
బిగ్ స్క్రీన్: 12.30,4.00,10.15
PVR INORBIT MALL 10.05,11.05,11.40,12.45,1.45, 2.20,3.50,4.50,6.55,7.55,10.00,11.00
PVR RK COMPLEX 10.15,12.55,4.00,4.30,7.35,11.10
PVR CENTRAL MALL 10.10,11.05,1.15,1.45, 4.20,4.50,7.25,7.55,10.30,11.00
PVR FROUM MALL 10.00,10.35,11.05,1.15,1.45,2.25, 3.35,4.50,5.30,6.40,7.15,7.55,9.45,10.20,11.00
INOX GVK 10.05,10.15,10.40,12.40, 1.15,3.40,4.20,6.40,7.25,9.40,10.00,10.30
INOX 9.45,10.35,12.45,1.30, 3.45,4.30,6.45,7.30,9.45,10.30
BIG Cinemas AMEERPET 10.00,10.30,1.00,1.50,4.10,7.20,7.50,10.40
BIG Cinemas SHAMEERPET 10.00,10.45,1.00,4.10,7.20,7.45,10.40
Cinépolis KUKATPALLY 9.40,10.20,11.30,12.10, 1.30,3.20,4.107.50,9.25,10.15,11.00
Cinépolis CCPL - MALKAJGIRI 9.40,10.40,12.30,1.30, 3.40,4.40,6.50,7.50,10.00,11.00
Cinépolis ATTAPUR 9.20,10.20,11.00,12.30,1.30, 2.10,3.40,4.40,6.50,7.50,10.00,11.00
TIVOLI SECUNDERABAD సికింద్రాబాద్ - 11.00,1.50, 4.10,4.45,7.00,7.45,10.00,10.45
Cine Planet 10.40,1.35,4.35,7.20,10.25
11.00,1.10,2.00,4.10,5.00,8.00,10.40,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.15,9.15
ASIAN CINE SQUARE ఉప్పల్ - 10.35,1.35, 1.55,4.45,7.30,7.40,10.40
ASIAN LAXMIKALA CINEPRIDE 11.30,2.45,6.20,9.45
ASIAN MULTIPLEX KUKATPALLY 10.40,1.45,4.50,10.20
ASIAN 10.30,1.25,4.50,7.25,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా - 10.40,1.40,7.40,10.40
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ - 2.15,6.15,9.15
Cinetown MIYAPUR 11.15,2.30,6.15,9.15
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,1.50,7.30,10.30
ASIAN SHAH SHADERWAN ఎ/సి - చింతల్ 2.30,9.30
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN గీతా ఏషియన్ - నిజామాబాద్
SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
S2 CINEMAS WARANGAL ఎస్2 సినిమాస్ - వరంగల్

స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
షామా సినిమా - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
మెట్రో - బహుదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీసాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్ 12.00,3.00,7.00,10.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.00,9.00

జెమిని పిక్చర్ ప్యాలెస్ - వరంగల్
దేవి కాంప్లెక్స్ - వరంగల్
ఆదిత్యా 70 ఎ/సి - ఖమ్మం
తిరుమల - నిజామాబాద్
మమత ఎ/సి - కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
నటరాజ్ - నిజామాబాద్
శ్రీగణేష్ ఎ/సి - ఆదిలాబాద్
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీనివాస ఎ/సి - తాండూరు
పరమేశ్వరి- కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
లక్ష్మి 70 ఎ/సి - కొప్పల్
దుర్గా కళామందిర్ - జగిత్యాల
శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ
మీరాజ్ సినీమాస్ - గుల్బర్గ
ముక్తా ఎ2 - గుల్బర్గ
అమర్ 70 ఎ/సి - బాల్కి
మంజునాథ్ - సింధనూర్
జయశ్రీ ఎ/సి - షాపూర్
వెంకటేశ్వర - బసవకళ్యాణి
అమర్ ఎ/సి - గంగావతి
ఎస్ఎన్‌టి - రాయచూర్

INDRA FILMS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల

AFTER కుమారి 21F
SUKUMAR presents
Sukumar writings

దర్శకుడు

His passion.. her love...



STORY, SCREENPLAY, DIALOGUES & DIRECTION JAKKA HARI PRASAD
PRODUCERS BHCSP VIJAYA KUMAR THOMAS REDDY ADURI RAVI CHANDRA SATTI
MUSIC SAI KARTHEEK CINEMATOGRAPHY PRAVEEN ANUMOLU EDITING NAVIN NOOLI EXECUTIVE PRODUCER RAMESH KOLA ART B RAMCHANDAR SINGH

సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

- భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
- రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
- ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
- లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,6.20,9.20
- సినీటౌన్ మల్టీప్లెక్స్ - మియాపూర్ 2.15,6.30,9.30
- రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- కుమార్ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00
- లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
- SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్ 2.15,7.45	దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.50
PVR - మాదాపూర్ 4.10,10.30	- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
PVR - బంజారాహిల్స్ 10.15,7.55	ASIAN - ఉప్పల్ 10.50,7.40
PVR - పంజాగుట్ట 11.00,7.25	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 4.40
PVR - కూకట్‌పల్లి 12.40,7.15	ASIAN - అత్తాపూర్ 10.50,4.30
INOX - బంజారాహిల్స్ 1.30,7.40	ASIAN RADHIKA - కాప్రా 10.50,4.40
INOX - కాచిగూడ 1.00, 7.10	ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 11.15
AMEERPET - అమీర్‌పేట్ 10.45,10.50	MULTIPLEX BVK - ఎల్.బి.నగర్ 2.10.,7.45
SHAMEERPET - శామీర్‌పేట్ 4.50	ASIAN షా - చింతల్ 11.15,6.15
Cinépolis - కూకట్‌పల్లి 11.00,6.30	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మల్కాజ్‌గిరి 11.10,7.35	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinépolis అత్తాపూర్ 2.10,10.30	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI - సికింద్రాబాద్ 11.00,1.40	ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్
Cine Planet - కొంపల్లి 10.45,7.40	

రాధికా - వరంగల్	తేజా మ్యాక్స్ - సూర్యాపేట్	మహేశ్వరి - కొత్తగూడెం
నర్తకి ఎ/సి - ఖమ్మం	కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ	భద్రాద్రి - భువనగిరి
రాజా డీలక్స్ - కరీంనగర్	శ్రీనివాస - సిద్దిపేట	నటరాజ్ - జగిత్యాల
అశోకా - నిజామాబాద్	వెంకటేశ్వర - మంచిర్యాల	వెంకటరమణ - జడ్చర్ల
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	రాజేష్ - గోదావరిఖని	శ్రీనివాస - మహబూబాబాద్

నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్న 35 ఎంఎం ఎ/సి అబిడ్స్ - 11.30,2.30

- అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,6.15,9.15
- లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.30AM

రేపటి నుండి:

- రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15
- లక్ష్మీకళా - మూసాపేట్ 11.15AM
- సినీప్లానెట్ - కొంపల్లి 11.15AM
- సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 11.00AM

- రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - వరంగల్
- కిన్నెరసాని 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
- రంగ 70 ఎంఎం ఎ/సి - వనపర్తి
- బాబా 70 ఎంఎం ఎ/సి - నారాయణ్‌పేట్
- రాజారమేష్ 70 ఎంఎం ఎ/సి - ఆర్మూర్
- శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - సత్తుపల్లి
- శ్రీగణేష్ 70 ఎంఎం ఎ/సి - షాద్‌నగర్
- చంద్రహాస్ 70 ఎంఎం ఎ/సి - గంగావతి

Releases - 9296509333 / 9989522999

నేడే బ్రహ్మాండమైన విడుదల



చిన్మయానంద ఫిలింస్, త్రూ పిఆర్‌కె ఫిలింస్ రిలీజ్ - 9154578901

- లక్ష్మీకళా - మూసాపేట్ 11.30AM
- విజయలక్ష్మి మల్టీప్లెక్స్ - ఎల్.బి.నగర్
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- అంజలి 70 - సికింద్రాబాద్ 11.15AM

PRASADS | PVR | PVR | PVR | PVR | INOX | INOX | Cinemas AMEERPET | Cinemas SHAMEERPET | Cinépolis | Cinépolis | Cinépolis | TIVOLI | Cine Planet | ASIAN | ASIAN | ASIAN | ASIAN RADHIKA | ASIAN SHIVA GANGA | Cinetown | ASIAN SHAH SHAHENSHAH | ASIAN | GEETHA ASIAN | SVC

మహేశ్వరి ఎ/సి - మహబూబ్‌నగర్	తిరుమల 70 ఎంఎం ఎ/సి - ఉట్నూర్
రంగ 70 ఎంఎం ఎ/సి - వనపర్తి	రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - వరంగల్
బాబా 70 ఎంఎం ఎ/సి - నారాయణపేట	

CHINMYANANADA FILMS thro PRK RELEASE - 9154578901

1940లో ఒక గ్రామం (జాతీయ అవార్డు చిత్రం), హై స్కూల్, కమలతో నా ప్రయాణం, లజ్జ లాంటి విభిన్న తరహా చిత్రాల దర్శకులు నరసింహా నంది దర్శకత్వం వహించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



- లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15AM
- సినీప్లానెట్ మల్టీప్లెక్స్ - కొంపల్లి 11.00AM

PRASADS ఎ/సి - 12.45PM	INOX ఎ/సి - 4.30PM	ఇసిఐఎల్ - 11.15AM
PVR ఎ/సి - 05.00PM	INOX ఎ/సి - 11.00PM	ASIAN ఎ/సి - 11.00AM
PVR ఎ/సి - 01.30PM	Cinépolis ఎ/సి - 2.00PM	ASIAN ఎ/సి - 10.50PM
PVR ఎ/సి - 10.30PM	Cinépolis ఎ/సి - 3.30PM	

రామకృష్ణ - వరంగల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్	అలంకార్ - సూర్యాపేట	కృష్ణప్రియ - కోదాడ
కిన్నెరసాని - ఖమ్మం	మహేశ్వరి - మహబూబ్‌నగర్	N CINEMAS 9000181796	

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా జెట్టి వేణుగోపాల్

బాల్కొండ: భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బాల్కొండకు చెందిన జెట్టి వేణుగోపాల్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ సిద్ధాంతాలను క్రమశిక్షణతో కార్యకర్తలతో కలుపుకుని ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై పోరాడాలని సూచించారు. తమపై నమ్మకంతో జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించినందుకు జెట్టి వేణుగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

డిగ్రీ కళాశాలకు భవనం నిర్మించేదెప్పుడో?

- మూడేళ్ల క్రితం కళాశాల మంజూరైనా, స్థలం కేటాయించక ఇబ్బందులు
- జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న డిగ్రీ తరగతులు
- గదుల కొరతతో ఇక్కట్లు
- ప్రతిపాదనలు పంపినా.. స్పందించని ప్రభుత్వం

జర దేఖో!!



భీమ్‌గల్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న తరగతులు

భీమ్‌గల్: విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం భీమ్‌గల్ మండలానికి మూడేళ్ల క్రితం డిగ్రీ కళాశాలను మంజూరు చేసినా, భవన నిర్మాణాన్ని చేపట్టేందుకు స్థలం లేక మూడేళ్లుగా జూనియర్ కళాశాలలోనే కేటాయించిన గదుల్లో తరగతుల్ని నిర్వహిస్తున్నారు. భీమ్‌గల్ చుట్టూ పక్కల మండలాల గ్రామాల, విద్యార్థులకు కనీస విద్యా సౌకర్యాం కల్పించాలని యువజన సంఘాల ఆధ్వర్యంలో గతంలో ఉద్యమం చేపట్టగా స్పందించిన ప్రభుత్వం డిగ్రీ కళాశాలకు మంజూరు ఇచ్చింది. కళాశాల మంజూరుతో పాటే భవన నిర్మాణం చేపట్టేందుకు నిధుల్ని మంజూరు చేసింది. కాగా రెవెన్యూ అధికారులు భవన నిర్మాణం కో సం ప్రస్తుత కస్తూర్బా విద్యా ల యం ఎ దురుగా స్థలాన్ని చూయించగా ఆ స్థలం అసైన్డ్ పట్టాభూమి కావడంతో పట్టాదారు తన స్థలమని అధికారులకు విన్నవించుకోవడంతో ఆదిలోనే సమస్య ఎదురయ్యింది. దీంతో ముందుగా తరగతుల నిర్వహన కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే రెండు గదుల్లో డిగ్రీ కళాశాల కొనసాగిం చాలని ఉన్నతవిద్యాశాఖ ఆదేశాలు జారి చేసింది. డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలకు ఒక్కో ఏడాది నాల్గు గ్రూపలకు 12 గదులు, ప్రిన్సిపాల్, లైబ్రరీ, స్టాఫ్ రూం, లేబోరేటరి, కోసం మరో 4 గదులు అవసరమవుతాయి. మొదటి ఏడాది కొంత ఇబ్బంది అయినప్పటికీ జూనియర్ కళాశాలలో ఇరువురు కళాశాలల ప్రిన్సిపాల్స్ సమన్వయంతో ఉండటంతో తరగతి గదుల విషయంలో ఇబ్బందులు తలెత్తడం లేదు. స్వంత భ వనం లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య కూడా అంతంత మాత్రంగానే ఉంటోంది. మండలకేంద్రంలో ప్రభుత్వ కళాశాలకు పోటీగా మరో రెండు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఉండి అడ్మిషన్స్ సమయంలో పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. విద్యావిషయంలో ముం దున్నప్పటికీ ప్రభుత్వం భవన నిర్మాణం కోసం స్థలం కేటాయింపు చేయకపోవడంతో తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఫలి తాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచి 98 శాతం ఫలితాలు సాధించి, పీజీఎం ట్రెన్స్‌లో ముగ్గురు విద్యార్థులు సీట్లు సాధించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కళాశాల కోసం ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

స్థలం కేటాయింపు కోసం ప్రతిపాదనలు పంపించాం..



డిగ్రీ కళాశాల స్వంత భవనం కోసం స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చాం. కస్తూర్బా విద్యాలయం ఎదురుగా అసైన్‌మెంట్ స్థలం ఉందని అక్కడ నిర్మించుకోవాలని ఆదేశించారని కాగా ఆ స్థలం తమదని కొందరు పట్టాదారులు రావడంతో సమస్య ప్రారంభమయ్యింది. ప్రస్తుతం రెవెన్యూ అధికారులు స్థలం చూపితేనే సమస్య తీరుతుంది.

- బి. శ్రీనివాస్, డిగ్రీ కళాశాల కో-ఆర్డినేటర్, భీమ్‌గల్

తరగతులను పూర్తి స్థాయిలో నిర్వహించాలి..



మండల కేంద్రంలో గత మూడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన డిగ్రీ కళాశాలకు ప్రభుత్వం వెంటనే స్వంత భవనం నిర్మించాలి. విద్యార్థులకు ఇబ్బంది కాకుండా తరగతులను పూర్తి స్థాయిలో నిర్వహించాలి. కళాశాలలకు స్వంత భవనంతో పాటు అన్ని హంగులు కల్పించి పోటీతత్వంతో కూడిన విద్య నందించాలి.

- మాణిక్యాల శ్రీనివాస్, జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు

ఇంటర్వ్యూ

నోటీసులు ఇస్తున్నా గ్రంథాలయ పన్నును చెల్లించడం లేదు



గంగాధర్ గౌడ్, గ్రంథపాలకుడు, భీమ్‌గల్

ఆంధ్రజ్యోతి: గ్రంథాలయానికి గ్రామ పంచాయతీల ద్వారా యేటా ఎంతసెస్ (పన్నురూపంలో) రావాలి. ఎంత వస్తోంది. ?

గ్రంథపాలకుడు: పన్నుల రూపంలో గ్రంథాలయ పన్ను 8 శాతం వసూలు చేస్తారు. ఈ రకంగా వసూలైన దానిలో 2 లక్షల వరకు రావాల్సి ఉంది. కనీసం 10 శాతం కూడా రావడం లేదు. నోటీసులు ఇస్తున్నప్పటికీ స్పందన లేదు.

ఆంధ్రజ్యోతి: భీమ్‌గల్ గ్రంథాలయంలో ఎంత మంది శాశ్వత సభ్యులున్నారు? రోజు ఎంతమంది రీడర్లు గ్రంథాలయానికి వస్తారు ?

గ్రంథపాలకుడు: గ్రంథాలయంలో శాశ్వత సభ్యులు 1670 మంది ఉన్నారు. ప్రతిరోజు 80 మంది వరకు గ్రంథాలయానికి రీడర్లు వస్తారు.

ఆంధ్రజ్యోతి: ఏలాంటి పుస్తకాలకు రీడర్లు ఆదరణ చూపుతున్నారు. ?

గ్రంథపాలకుడు: ఇటీవల కాలంలో ఎక్కువ శాతం విద్యార్థులు, యువత పోటీతత్వ పుస్తకాలకు ఆదరణ చూపుతున్నారు. వీటితో పాటు దినపత్రికలు, ఎక్కువగా చదువుతున్నారు.


ఆంధ్రజ్యోతి: ఏయే పత్రికలు గ్రంథాలయంలో లభిస్తాయి. ?

గ్రంథపాలకుడు: 10 రకాల పేపర్లు, వీటిలో 2 రకాల ఇంగ్లీష్ పేపర్లు, 4 వార పత్రికలు 2 పక్ష పత్రికలు, మాసపత్రికలు, ఎంప్లాయిమెంట్ న్యూస్ తదితర పత్రికలు వస్తాయి.

-భీమ్‌గల్

లెన్స్ స్టోరీ

వృథాగా మారిన నీటి ట్యాంకర్



భీమ్‌గల్ గాతు పంచాయతీ ఆధ్వర్యంలో ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రజాధనంతో కొనుగోలు చేసిన నీటి ట్యాంకర్ చెడిపోవడంతో వృథాగా మారింది. ట్యాంకర్‌కు మరమ్మతు చేయించాల్సిన అధికారులు స్పందించకపోవడంతో హైస్కూల్ ఆవరణలో వృథాగా మారి పూర్తిగా చెడిపోతోంది. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి వృథాగా ఉన్న నీటి ట్యాంకర్‌కు మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

-భీమ్‌గల్

'తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం '



గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

భీమ్‌గల్ రూరల్ : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని లక్ష్మీ అన్నారు. భీమ్‌గల్ మండలంలోని పల్లికొండ గ్రామంలో గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లిపాల వారోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులు క్రమంతప్పకుండా పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్ పీహెచ్‌సీలో కేసీఆర్ కిట్ అందజేత



కేసీఆర్ కిట్టును అందజేస్తున్న డాక్టర్ అశోక్

వేల్పూర్ : వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పు చేసుకున్న వేల్పూర్‌కు చెందిన వందనకు ప్రభుత్వం మంజూరు చేసిన కేసీఆర్ కిట్టును గురువారం పీహెచ్‌సీ డాక్టర్ అశోక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేయించుకున్న వారికి ప్రభుత్వం ద్వారా రూ. 12 వేలతో పాటు బిడ్డకు, తల్లికి సంబంధించిన వస్తువు లతో కూడిన కేసీఆర్ కిట్లను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వై జర్లు ప్రభాకర్, నిరీక్షణ, పీహెచ్ఎన్ అజ్రా బేగామ్, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'సీఎం సభకు జనసమీకరణ చేయాలి'



ముప్కాల్ సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

బాల్కొండ: ఈ నెల 10న శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు జన సమీకరణ చేయాలని ముప్కాల్ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం ముప్కాల్ మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రివర్స్ పంపింగ్‌కు కార్యక్రమానికి శంకుస్థాపన చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలను అధిక సంఖ్యలో సమీకరించాలని సూచించారు. గ్రామాల్లో కార్యకర్తలు జన సమీకరణ కోసం ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. నాయకులు,కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి, నల్లూర్ సర్పంచులు నార్ల అంజయ్య, శ్రీనివాస్, ముప్కాల్ ఎంపీటీసీలు గంగాధర్, గోపాల్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు శ్యాం, నాయకులు ఆకుల రాజారెడ్డి, రాజేశ్వర్, భూమన్న, జక్క గంగారాం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పోల్స్, లూజ్ లైన్స్ సవరించాలని వినతి

భీమ్‌గల్ : మండల కేంద్రంలోని బాపూజీ కాలనీలో విద్యుత్ పోల్స్ సరిగ్గా లేక, లూజ్ లైన్స్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఏఈఈకి గురువారం వినతిపత్రం అందజేశారు. కాలనీ ఏర్పడిన నాటి నుంచి చిన్నపోల్స్ ఉండడంతో పాటు విద్యుత్ తీగలు లూజ్‌గా ఉండడం వల్ల రోడ్లపై వచ్చిపోయే వారికి తాకేలా ప్రమాదకరంగా విద్యుత్ తీగలున్నాయని ఏఈఈకి వివరించినట్లు వీడీసీ చైర్మన్ సిహెచ్. గంగాధర్ తెలిపారు. కాలనీలో కొత్తగా ఎత్తైన పోల్స్‌ను వేసి లూజ్‌లైన్స్‌ను సవరించి విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన కరెంట్ ఇవ్వాలని, షాట్ సర్క్యూట్ సమస్య తొలగించాలని కోరినట్లు వారు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
17 6
బాల్కొండ
నిజామాబాద్ ၊ శుక్రవారం 4 ఆగస్టు 2017
బాల్కొండ ၊ కమ్మర్‌పల్లి ၊ వేల్పూర్ ၊ మోర్తాడ్ ၊ భీమ్‌గల్ ၊ మెండోర ၊ ముప్కాల్ ၊ ఏర్గట్ల

హలో..హలో.. వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7095510983	ఏపీఎం	8790990142	మం.పశువైద్యాధికారి	9603625163
తహసీల్దార్	9491036905	పీహెచ్‌సీ డాక్టర్	9440795469	ఈజీఎస్‌ఏపీవో	7095510130
ఈవోపీఆర్డీ	9347356708	ఎంఈవో	8341146834	ట్రాన్స్‌కో ఈఏఈ	9440811636
ఎస్సై	9440795469	ఐకేపీ ఏపీఎం	8790990142	ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈవో	8885553302
వ్యవసాయాధికారి	7288894585	ఇరిగేషన్ ఏఈ	9701367502		

మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులకు భూమిపూజ



మోర్తాడ్‌లో భూమి పూజ చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్‌లు

మోర్తాడ్: మండల కేంద్రంలోని గోవిందరెడ్డి కాలనీలో మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికీ నల్లా ద్వారా నీరు ఇవ్వడానికి పైప్‌లైన్ పనులు నిర్మాణానికి ఎంపీపీ కల్లెడ చిన్నయ్య, సర్పంచ్ దడివె నవీన్ భూమి పూజ చేశారు. ఈ పైప్‌లైన్ నిర్మాణానికి మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మూడున్నర కోట్లు మంజూరి చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మురళీ గౌడ్, శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేసి రాజేశ్వర్ యూసుఫ్, కల్లెడ ఏలియా, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ గంగాధర్

బాల్కొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను సర్పంచ్ తౌటు గంగాధర్ గురువారం పంపిణీ చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బోధన జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సీతయ్య, ఎస్ఎంసీ చైర్మన్ రాములు, ఉపాధ్యాయులు దేవారాం, సాయన్న, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాఖీలు కట్టిన బ్రహ్మకుమారిలు

మోర్తాడ్: మండల కేంద్రంలోని నాయకులకు గురువారం బ్రహ్మకుమారీలు రాఖీలను కట్టారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ కల్లెడ చిన్నయ్యకు, సర్పంచ్ దడివె నవీన్‌కు రక్షాబంధన్‌ను పురస్కరించుకొని రాఖీలను కట్టారు. ఈ సందర్భంగా బ్రహ్మ కుమారీలు రక్షాబంధన్ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ముప్కాల్‌కు స్వర్గ రథం అందజేత



స్వర్గ రథాన్ని అందజేస్తున్న దృశ్యం

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన సోదరులు బొంపెల్లి భూమేశ్వర్, రాజు పట్టణానికి సుమారు రూ.10 లక్షల విలువైన స్వర్గ రథాన్ని అందజేశారు. వారి తండ్రి బొంపెల్లి చందూలాల్, మామ కొండ్ర సాంబయ్య జ్ఞాప కార్థం గ్రామాభివృద్ధి కమిటీకి స్వర్గ రథాన్ని వితరణ చేశారు. ముప్కాల్ మండల ప్రజల సౌకర్యార్థం స్వర్గ రథం అందజేయడం అభినందనీయమని గ్రామస్తులు అభినందించారు. గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, తదితరులు ఉన్నారు.

రామన్నపేట్ గ్రామంలో కప్పకావిడి

వేల్పూర్ : వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచిన వరుణదేవుడు కరుణించకపోవడంతో గురువారం మండలంలోని రామన్న పేట్ గ్రామంలో వర్షాలు కురువాలని, పాడి పంటలు బాగా పండాలని వరుణ దేవుడిని వేడుకుంటూ గురువారం గ్రామస్తులు కప్పకావిడి ఆడారు. గ్రామంలోని కొందరు యువకులు వాయిద్యాలతో ఒక కర్రకు వేపాకులు, కప్పను కట్టి వాటికి పసుపు కుంకుమ పూసి వరుణ దేవున్ని ప్రార్థిస్తూ పాటలు పాడుతూ గ్రామంలో కప్పకావిడి ఆడారు.



రామన్నపేట్ గ్రామంలో కప్పకావిడి ఆడుతున్న గ్రామస్తులు

విద్యార్థులకు తపాలశాఖ ఆధ్వర్యంలో లెటర్ రైటింగ్ పోటీలు



లెటర్ రైటింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కమ్మర్‌పల్లి: తెలంగాణ పోస్టల్ శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఉన్నత పాఠశాలలో లెటర్ రైటింగ్ పోటీలు నిర్వహించారు. పోస్టల్ జిల్లా సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు ఈ పోటీలు నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన సుమారు 80 మంది విద్యార్థులు డీయర్ బాపూ యూ ఇన్‌స్పైర్‌మీ అనేఅంశంపై లెటర్ రైటింగ్ పోటీల్లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోటీలు నిర్వహింపబడతాయని ప్రథమ బహుమతిగా 25 వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు, తృతీయ బహుమతిగా రూ. 5 వేలు నగదు అందజేయనున్నట్లు తెలిపారు. లెటర్ రైటింగ్ అనంతరం విద్యార్థులు తాము రాసిన ఉత్తరాలను చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ తెలంగాణ హైదరాబాద్‌కు పంపుతామని పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్ తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో బహుమతిని సాధిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. మధుసూదన్, కేవి శశీంద్రరావు, నేషనల్ సేవింగ్స్ ఏజంట్ జిల్లా వసంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

వేల్పూర్ పీహెచ్‌సీలో మండల సమన్వయ సభ్యుల సమావేశం

వేల్పూర్ : వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యాధికారి అశోక్ ఆధ్వర్యంలో మండల సమన్వయ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలన్నారు. అనంతరం అమ్మఒడి, తల్లిపాల ప్రాముఖ్యత, మిజిల్స్ రూబెల్లా, ఎంఆర్ టీకా, నులిపురుగుల నివారణ కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల గురించి డాక్టర్ అశోక్ వివరించారు. ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్న ఎంఆర్ టీకాలను 15 సంవత్సరాలలోపు పిల్లలందరికి తప్పకుండా ఇచ్చేలా సమన్వయ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ హజ్రా బేగం, సుపర్‌వైజర్లు ప్రభాకర్, నిరీక్షణ, ఐసీడీఎస్ సూ పర్‌వైజర్ నీరజ, ఐకేపీ సీసీలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అశోక్

'లయన్స్ సేవా కార్యక్రమాల్లో ముందుండాలి'



మాట్లాడుతున్న లయన్స్ గవర్నర్ బాబురావ్

బాల్కొండ: లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ బాబురావ్ అన్నారు. ముప్కాల్ మండల కేంద్రంలోని జీవీఆర్ గార్డెన్‌లో గురువారం నిర్వహించిన బాల్కొండ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రపంచంలోనే లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు అధిక సంఖ్యలో చేపడుతోందని అన్నారు. బాల్కొండ లయన్స్ క్లబ్ అధిక సంఖ్యలో ఉచిత కంటి శిబిరాలు, ఆక్యుపెషర్ క్యాంపులు నిర్వహించి ప్రజలు అవార్డులు అందుకోవడం అభినందనీయమన్నారు. లయన్స్ సేవలు గ్రామీణ ప్రాంతంలో మరింత విస్తరింప జేయాలని సూచించారు. ప్రకాష్, ప్రవీణ్, బాల్కొండ మండల అధ్యక్షుడు పోశెట్టి, కార్యదర్శి రాములు, కోశాధికారి సతీష్, సభ్యులు చిన్నయ్య, రమేష్, అంజయ్య, జీవన్, సాయన్న, గంగాధర్ పాల్గొన్నారు.

నేడు అంక్సాపూర్‌లో టీఆర్ఎస్ మండల కార్యకర్తల సమావేశం

వేల్పూర్: మండలంలోని అంక్సాపూర్ గ్రామంలో శుక్రవారం టీఆర్ఎస్ మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి మహిపాల్ తెలిపారు. అంక్సాపూర్‌లోని హరిజన సంఘం కమ్యూనిటీ హాల్‌లో జరిగే ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ నెల 10 న ఎస్సారెస్పీకి వస్తున్న సీఎం కే సీ ఆర్ సభను విజయవంతం చేయడానికి ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

నేడు కమ్మర్‌పల్లిలో టీఆర్ఎస్ మండల సమావేశం

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండల టీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు గంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన సరుకెల పెద్ద గంగారాంకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును గురువారం టీఆర్ఎస్ పార్టీ నాయకులు అందజేశారు. గంగారాంకు అనారోగ్యం కావడంతో చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 44 వేలు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డికి గంగారాం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్క గంగారం, కమ్మరి రాజు, తదితరులు ఉన్నారు.

దేవన్‌పల్లిలో గిరిజనుల తీజ్ పండుగ

భీమ్‌గల్ రూరల్ : భీమ్‌గల్ మండలంలోని దేవన్‌పల్లి గ్రామంలో గురువారం గిరిజనులు భక్తి శ్రద్ధలతో తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. సంప్రదాయ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన పెద్దలు రామావత్ భీం నాయక్, రమేష్, చంద్రు, తదితరులు పాల్గొన్నారు.

బాధితకుటుంబానికి సునీల్‌రెడ్డి ఆర్థిక సాయం

బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు మగ్గిడి గంగన్న కుటుంబానికి టీఆర్ఎస్ నేత, ఆరెంజ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్‌రెడ్డి గురువారం ఆర్థిక సాయం అందజేశారు. గంగన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని గురువారం పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి తన వంతుగా సహాయం ఇచ్చి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ద్యాగ శేఖర్, లక్ష్మణ్, లింగన్న, శ్యాం, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

BANK PO/ CLERKS EXAM SPECIAL

1. Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. 'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. 'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

11. When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. What are the objectives of the Primary Dealers (PD) system?
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. Banks normally issue shares in which method?
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. "A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. What is "Floating rate loan"?
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. What is "Term loan"?
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. Interest shall be charged on all advances at which period?
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. The MCLR shall comprise, which of the following?
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. What is "Bulk Deposit"?
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

23. What is "Composite Cash Credit?
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. What is "Current Account"?
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. What is "Daily product"?
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. What is "Demand deposit"?
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. What is "Notice deposit"?
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. What is "Scheduled commercial Bank"?
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) d	14) b	19) a	24) a
1) a	5) e	10) d	15) e	20) a	25) b
2) e	6) a	11) b	16) a	21) e	26) b
3) e	7) a	12) e	17) a	22) a	27) b
4) d	8) a	13) b	18) b	23) b	28) a

Jobs ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$
2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2
3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) $Nacl$ జల ద్రావణం
4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$
5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2
6. ఫాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు
7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు
8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్
9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్
10. పాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్
11. పాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం
12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO
13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3
14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C
15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు
16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2
17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్
18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$
19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O
21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు
22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3
23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్
24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్
25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం
26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2
27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం
28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు
29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%
30. పోటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం
31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్
32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు
33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం
34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్
35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం
36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు
37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు
38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్
39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పోటాషియం
41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్
42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ
43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్
44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రానియం డి) పాదరసం
45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్
46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం
47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు
48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్
49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి


తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్‌ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్‌ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్



ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్‌ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

వరలక్ష్మీ వ్రతంతో సకల శుభాలు

● శ్రావణమాసంలో అత్యధిక మహిళలు ఆచరించే వ్రతం ● కోరిన కోరికలకు కొంగుబంగారం ఈ వ్రతం ● తోర గ్రంధి ప్రత్యేక పూజలు





నిజామాబాద్ కల్చరల్ :

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే
నారాయణ ప్రియే దేవీ
సుప్రీతా భావసర్వదా..

తామర పువ్వులో జన్మించి సర్వలోకుల చే పూజింపబడే నారాయణ ప్రియమైన ఓ మహాలక్ష్మీ అమ్మా ఇవే మా నమస్కారములు. శ్రావణ మాసం రెండవ శుక్రవారం మహిళా లోకానికి పెద్ద పండుగ. ఈ రోజున వరలక్ష్మీ అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని పండితులు చెబుతుంటారు. స్త్రీలు ఈ రోజున ఉదయాన్నే నిద్రలేచి ఇల్లునంతా శుభ్రపరుచుకుని, ముగ్గులు, తోరణాలను పెట్టి శోభాయమానంగా అలంకరిస్తారు. ధన, ధాన్య, వైద్య, విద్య, సంతానాది అష్టలక్ష్ములను పూజించిన ఫలితం ఈ ఒక్క వరలక్ష్మీ వ్రతం నాడు అమ్మవారిని పూజిస్తే లభిస్తుందని పురాణోక్తి.

భక్తి శ్రద్ధలతో మహాలక్ష్మీని పూజిస్తే..

ఓం శ్రీ మహాలక్ష్మీదేవి అంటు రెండు చేతులు జోడించి మనసులో ధ్యానించుకున్న భక్తులకు కోరిన ఫలాలను ప్రసాదించే తల్లి మహాలక్ష్మీదేవి. అమ్మవారిని ఈరోజున పూజ విధానాల్లో ఇత్తడి, రాగి, వెండి, బంగారు చెంబులో కొబ్బరికాయతో కలశరూపంలో పూజిస్తారు. కొందరు మహిళలు అమ్మవారిని ప్రతిష్ఠించి పాలు, తేనె, నెయ్యి వంటి వాటితో అభిషేకిస్తారు. అమ్మవారు సాక్షాత్తూ ఇంట్లో దిగివచ్చి కొలువైందా అన్నట్టుగా అమ్మవారికి చీరలు, రవికలు, పండ్లు, బెల్లం నేతితో తయారుచేసిన నైవేద్యాలతో యథాశక్తిగా పూజిస్తారు. మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన మహిళలైతే బిందెలకు చీరలను కట్టి పూలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా అమ్మవారిని ప్రతిష్ఠించి మరీ పూజలు జరుపుతారు. భక్తితో పూజిస్తే సకల శుభాలతోపాటు ధనవస్తువులు సమకూరుతాయని నమ్మకం.

తొరగ్రంధి పూజ ప్రత్యేకం..

వరలక్ష్మీ వ్రతం రోజున స్త్రీలు తొరగ్రంధి పూజను నిర్వహిస్తారు. ఈ రోజున వ్రతంలో తొరముల పూజ ఒక ప్రత్యేక క్రియ అయి ఉంది. తొమ్మిది ముళ్ళ దారముతో తొరయనే పవిత్రను తయారుచేస్తారు. తొరమునకు ప్రత్యేక పూజలు జరిపి చేతికి కట్టుకుంటారు. తొర గ్రంధిని బట్టి పూజలు నిర్వహించే ఆచారం పూర్వకాలం నుచి ఉంది. శ్రావణ శుక్లపక్షంలో వ్రతనిష్టతో కట్టుకునే తొరలను నెల కాని, పక్షం, మూడు రోజులు ఒక రాత్రి పగలుగా నిద్రిస్తారు. తొరలు ధరించడం కారణంగా పాపాలు తొలగిపోతాయని శాస్త్ర వచనం.

వ్రతమును ఈ విధంగా చేస్తారు..

ధన కనక వస్తు వాహనాది సమృద్దులకు మూలము వరలక్ష్మీ దేవి అమ్మ మాకు సౌభాగ్యాన్ని ప్రసాదించు తల్లీ అని కోరుకుంటూ మహిళలు వరలక్ష్మీ పూజలు జరుపుతారు. వరలక్ష్మీ పూజ చేయువారు ఇంటిని శుభ్రం చేసుకుని మామిడి, పూలతో ఇంటిని శోభాయమానంగా తయారుచేస్తారు. పూజ గ్రహంను రంగవెల్లులతో అలంకరిస్తారు. రంగవెల్లిపై పీటను పెట్టి దానిని అరటి, మామిడి, పూలతో తయారుచేస్తారు. పీఠంపై కొత్త వస్త్రాన్ని దానిపై రాగి చెంబు అందులో నీళ్ల లేదా బియ్యం పోసి బూరు తీయ్యని కొబ్బరికాయ, ఎర్రవస్త్రంతో కలశస్థాపన చేయాలి. వరలక్ష్మీ పూజకు ముందుగా ఇంటి గోత్రం, కుటుంబసభ్యుల పేర్లతో సంకల్పం చెప్పుకోవాలి. కలశ, గణపతి, గౌరి పూజను నిర్వహిస్తారు. వరాలను ప్రసాదించే తల్లి వరలక్ష్మీ నమో స్తుతే అంటూ వరలక్ష్మీ దేవిని ఆహ్వానిస్తారు. కలశం, ప్రతిమ రూపంలో అమ్మను ఆరాధిస్తారు. అమ్మ మహత్యాన్ని తెలిపే కథలు బ్రాహ్మణుని ద్వారా వింటారు. అమ్మకు భక్తితో కలువ, ఎరుపు రంగుపూలు, ఎరుపు అక్షింతలతో అష్టోత్తర శతనామాలతో పూజిస్తారు. వరలక్ష్మీ పూజను నియమ నిష్టలతో పూజలు నిర్వహించి తొరగ్రంధికి ప్రత్యేక పూజలు జరుపుతారు. అమ్మకు ఇష్టమైన బెల్లంతో తయారుచేసిన నైవేద్యాలను నివేధిస్తారు. లక్ష్మిదేవిని స్మరిస్తూ ముత్తయిదువులకు పూలు, పండ్లు, ఆకులతో పసుపు బొట్టులను అందజేస్తారు.

శోభాయమానంగా దేవాలయాలు..

శ్రావణమాస రెండో శుక్రవారమైన

సందర్భం

వరలక్ష్మీ వ్రతాన్ని పుర్కరించుకుని జిల్లాలోని మహలక్ష్మీ దేవాలయాలు శోభాయమానంగా మారాయి. నిజామాబాద్, ఆర్మూర్, కామారెడ్డి, బాన్సువాడ, బోధన్ తదితర దేవాలయాల్లో వరలక్ష్మీ వ్రతానికి సిద్ధమయ్యారు. ఆ దేవాలయాల కమిటీలు ఆలయాలకు మామిడి తోరణాలు, కొబ్బరి అరటి వంటి వాటితో శోభాయమానంగా అలంకరించారు. భక్తులు సామూహిక వరలక్ష్మీ వ్రతం చేసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

ప్రధాని మోదీని కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేలు







ప్రధానితో సెల్ఫీ దిగుతున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఎంపీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పార్లమెంట్‌లో గురువారం కలిశారు. జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుచేయాలని కోరుతూ ప్రధానమంత్రికి లేఖను అందించారు. రాష్ట్ర ప్రభుత్వం పసుపుబోర్డు ఏర్పాటు కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇప్పటికే భూకేటాయింపుతోపాటు ఇతర ఏర్పాట్ల కోసం 30కోట్ల రూపాయలను ప్రభుత్వం అందజేసిందని ప్రధానికి ఎంపీ వివరించారు. జిల్లాలో వేలాదిమంది రైతులు నిజాం కాలం నుంచి ప్రతీ యేడు పసుపు సాగు చేస్తున్నారని ప్రధానికి వివరించారు. పసుపు బోర్డు ఏర్పాటుచేయాలని వివిధ రాష్ట్రాల సీఎంలు ఇచ్చిన లేఖను ప్రధానికి అందజేశారు. బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పసుపు పంట పండించే రైతులు విత్తనాలు, పంటను అమ్మే దశలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రత్యేక పసుపుబోర్డును ఏర్పాటుచేస్తే వారికి మేలు జరుగుతుందని తెలిపారు. విదేశాల నుంచి పసుపు దిగుమతి చేసుకోవడంతో దేశంలోని రైతులకు నష్టం జరుగుతుందని వివరించారు. స్పైస్ పార్క్‌కు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి సహాయం చేయలేదని ప్రధానమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాని కూడా సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ కవిత తెలిపారు. ప్రధానిని కలిసినవారిలో ఎంపీ కవితతో పాటు పార్టీ పక్షనేత ఎంపీ జితేందర్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే షకీల్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మంథని ఎమ్మెల్యే పుట్ట మధు ఉన్నారు. ఇదిలావుండగా, ఢిల్లీకి వెళ్లిన ఎమ్మెల్యేలు ప్రధాని నరేంద్రమోదీతో కలిసి సెల్ఫీ తీసుకున్నారు. ఎమ్మెల్యేలు బిగాల గణేష్‌గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్‌రెడ్డి సెల్ఫీ తీసుకున్నవారిలో ఉన్నారు. అలాగే ఢిల్లీలో ఉన్న ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి వెంకయ్యనాయుడును ఎంపీలు, ఎమ్మెల్యేలు గురువారం కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. వెంకయ్యనాయుడిని కలిసినవారిలో ఎంపీ కల్వకుంట్ల కవిత, గుత్త సుఖేందర్‌రెడ్డి, సీతారాంనాయక్, జితేందర్ రెడ్డి, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్‌రెడ్డి, షకీల్, బిగాల గణేష్‌గుప్తా, విద్యాసాగర్‌రావు ఉన్నారు.

కేంద్ర మంత్రులను కలిసిన ఎంపీ కవిత

ఇందూరు: కేంద్ర మంత్రులను ఎంపీ కవిత గురువారం కలిసి పలు విజ్ఞాపనలను చేశారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి పీయూష్‌గోయల్‌ను కలిసి కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ నుంచి రావాల్సిన 314 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే మంజూరుచేయాలని కోరారు. అలాగే జగిత్యాలలో ఏకలవ్య పాఠశాలను కేటాయించాలని కేంద్ర గిరిజనాభివృద్ధిశాఖ మంత్రి జోయల్‌ఓరాంను కలిసి విన్నవించారు. అలాగే నిజామాబాద్ నియోజకవర్గంలో వందెకరాల్లో నిర్మించనున్న పార్క్‌కు ఆర్థిక సహాయమందించాలని అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి నరేంద్రసింగ్ థోమర్‌కు విన్నవించారు. ఎంపీ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారన్నారు.

శుక్రవారం గల్ఫ్ బాధితుల సమస్యలపై చర్చించేందుకు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి సుష్మాస్వరాజ్‌ను ఎంపీ కలవనున్నారు. గల్ఫ్ బాధితుల సమస్యలను పరిష్కరించాలని కేంద్రమంత్రిని కోరుతానని ఆమె తెలిపారు.

సీనియర్ ఖోఖో క్రీడాకారుల ఎంపిక

నిజామాబాద్ స్పోర్ట్స్: స్థానిక డీఎస్ఏ మైదానంలో జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన సీనియర్ ఖోఖో క్రీడాకారుల ఎంపికలు జరిగాయని జిల్లా సంఘ అధ్యక్షుడు ఎండీ అతీకుల్లా, కార్యదర్శి విద్యాసాగర్‌రెడ్డి తెలిపారు. ఇందులో ఎంపికైన బాలికలకు బాల్కొండ, బాలురకు వర్ని మ్యాట్రిక్స్ స్కూల్‌లో క్యాంప్ నిర్వహిస్తామన్నారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారు ఈ నెల 17 నుంచి 19వరకు రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో చాంపియన్ షిప్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఎంపికల్లో ఖోఖో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఎంవీ.సుబ్బారావ్, కోశాధికారి గంగాధర్, ఆర్గనైజర్ రాజేందర్, కార్యదర్శి ఎస్.గంగారెడ్డి, వ్యాయామోపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, మధు, స్రవంతి, సాయిబాబా, శ్రీకాంత్, హరీష్, రవి, నాగేశ్వర్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన బాలుర జటు

ఎంసీ.శ్రీనివాస్, బీ.నందులాల్, బీ.రాము, ఎం.లోకేష్, పీ.ముక్తీశ్వర్, టీ.వెంకటేష్, డీ.సుధాకర్ , ఎం.సురేష్, బలరాం, కే.వినోద్, నవీన్, టీ.నవీన్, ఎస్.అరుణ్, బీ.సాయికుమార్, హెచ్.పవన్, జేచంద్రశేఖర్.

బాలికల జట్టు

ఏ.శృతి, ఎస్.సంధ్య, బీ.శిరీష, పీ.శ్రీదేవి, ఏ.సరస్వతి, ఏ.సృజన, వీ.నవ్య, యూఅఖిల, కే.మేఘన, బీ.రిషిక, సీహెచ్.శిరీష, ఈ.కీర్తి, కే.వాణి, ఎస్.మమత, ఏ.దీపిక. పీ.శ్రీదేవి, కే.సవిత, గంగారనర్సూ, జే.కిరణ్మయి

హలో..హలో.. రెవెన్యూ విభాగం అధికారుల ఫోన్ నెంబర్లు

రెవెన్యూ ఆఫీసర్	7331187243	జోన్ 5 ఆర్ఐ	7331187248
జోన్ 1 ఆర్ఐ	7331187249	బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్	9505021026
జోన్ 2 ఆర్ఐ	7331187245		
జోన్ 3 ఆర్ఐ	7331187247		
జోన్ 4 ఆర్ఐ	7331187246		

మొక్కల పెంపకంతోనే సమృద్ధిగా వర్షాలు

◆ మేయర్ సుజాత


మొక్కలు నాటుతున్న మేయర్


.. అటవీ శాఖ అధికారులు

ఇందూరు: చెట్ల పెంపకంతోనే సమృద్ధిగా వర్షాలు కురిసి సాగు, తాగునీటికి ఇబ్బందులు ఉండవని ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటి సంరక్షించాలని నగర మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం అన్నారు. గురువారం నగరంలోని 14వ డివిజన్ పరిధిలోగల లాల్‌బాగ్ పార్క్ వద్ద హరితహారం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ అంతిరెడ్డి లత దేవేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన హరితహారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మేయర్ ఆకుల సుజాత, కమిషనర్ నాగేశ్వర్‌లు మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ బంగారు తెలంగాణతో పాటు హరిత తెలంగాణగా మార్చడానికి సీఎం కేసీఆర్ హరిత హారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి తమ కన్నబిడ్డలుగా వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు రషీద్, కొండల్‌రావ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి: పీఈసీఎఫ్ పికె.జా

సుభాష్‌నగర్: మొక్కలను సంరక్షించి తెలంగాణను హరిత తెలంగాణగా మార్చాలని పీఈసీఎఫ్ పీకే జా అన్నారు. గురువారం నగరంలోని ఫారెస్ట్ అధికారులతో హరితహారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం నగరంలోని ఫారెస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించిన నేచర్ పార్కులో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు నాటిన మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వాటిని కాపాడే బాధ్యత ప్రతీ ఒక్క అధికారిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ యోగితారాణా, నగర మేయర్ ఆకుల సుజాత, సీసీఎఫ్ వినయ్‌కుమార్, డీఎఫ్‌వో వీఎస్ఎన్‌వీ ప్రసాద్, బోధన్ సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎఫ్‌డీవో వేణుబాబు, రేంజ్ ఆఫీసర్ రవిమోహన్ భట్, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి చట్టబద్ధతకు వివాహ నమోదు తప్పనిసరి

◆ కమిషనర్ నాగేశ్వర్


మాట్లాడుతున్న కమిషనర్ నాగేశ్వర్

ఇందూరు: పెళ్లికి చట్టబద్ధత కల్పించడానికి వివాహాలను నగర పాలక సంస్థలో మ్యారేజ్ రిజిస్ట్రేషన్ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ నాగేశ్వర్ అన్నారు. గురువారం నగరపాక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ వివాహ నమోదు చట్టం 2006 సెక్షన్ 8 ప్రకారం వివాహం జరిగిన 30 రోజుల్లో అవసరమైన ధృవీకరణ పత్రాలు అందజేసి మ్యారేజ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. పూర్తి వివరాలు సరైనవని ధ్రువీకరించుకుని సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. పెళ్లికి చట్టబద్ధత కల్పించడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి పొందడానికి అవకాశం కలుగుతుందన్నారు. బాల్య వివాహాలు, ప్రేమ పెళ్లిళ్ల పేరిట రుజువు లేని పెళ్లిళ్లు నిరోధించవచ్చన్నారు. సైనిక, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు చేసే వారికి విదేశాలకు వెళ్లేవారికి కుటుంబ సభ్యులుగా గుర్తించడానికి ధ్రువీకరణ పత్రంలా ఉపయోగంగా ఉంటుందన్నారు. వివాహ నమోదుకు తప్పుడు సమాచారం ఇచ్చేవారికి వెయ్యి రూపాయల వరకు జరిమానా, ఏడాది జైలు శిక్ష లేదా రెండు అమలు చేసే అవకాశం ఉంటుందని వివరించారు. వివాహ నమోదుకు నగర పాలక సంస్థ ఆరోగ్య అధికారి, కమిషనర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనన మరణ రిజిస్ట్రార్ దాసు తదితరులు పాల్గొన్నారు.

పెన్నులు, నోట్ పుస్తకాల పంపిణీ

సుభాష్‌నగర్: శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం మల్యాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 150 మంది స్కూల్ విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. తమ సంస్థ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఆనందదాయకమని శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సతీష్, యాదగిరి, సురేశ్, రాంమోహన్, శ్రీనివాస్, శేఖర్, శ్రీకాంత్, నగేశ్, దినేష్, వెంకటేశ్వర్లు, మాతాని శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.


పెన్నులు పంపిణీ చేస్తున్న దృశ్యం

వంటగ్యాస్ సబ్సిడీ ఎత్తివేతపై నిరసన


ధర్నాచౌక్‌లో వామపక్షాల నిరసన

నిజామాబాద్ అర్బన్: కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై ఇస్తున్న సబ్సిడీని ఎత్తివేయడంతో పాటు ప్రతీనెల సిలిండర్‌పై 4 రూపాయల ధర పెంపునకు నిరసనగా అఖిల భారత రైతుకూలీ సంఘం, ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా చౌక్‌లో నిరసన వ్యక్తం చేశారు. సిలిండర్‌ను బోర్లవేసి కట్టెల పొయ్యిపై వంటలు చేసి నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ పేదలకు అన్యాయం చేస్తుందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు ప్రభాకర్ అన్నారు.


మాట్లాడుతున్న కంజర భూమయ్య

'నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి'

పెద్దబజార్: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.భుమయ్య అన్నారు. గురువారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమమంటే ఫాంహౌజ్‌లో కూర్చొని మాట్లాడడం కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యతలో ఉన్న చంద్రశేఖర్‌రావు హుందాగా ఉండాలని ఆయన మాట్లాడిన మాటలు, పద జాలం మరుసటి రోజు పత్రికలో చూసుకోవాలని కమ్యూనిస్టులపై అసత్య ఆరోపణలు చేయడం ముగిసిన చరిత్ర అని ఎగతాలి చేయడం కేసీఆర్‌కు తగదన్నారు. ఈ సమావేశంలో సహాయ కార్యదర్శి సుధాకర్, రాజన్న, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పీఎం కార్మికుల సమ్మె



సమ్మె చేస్తున్న ఎస్‌పీఎం కార్మికులు

సుభాష్‌నగర్: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నగరంలోని పవర్ హౌజ్ కాంపౌండ్ ఆవరణలో గురువారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌పీఎంలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాల్లో పనిచేస్తున్న రిపేర్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఈఎస్ఐ, ఈపీఎఫ్ సంబంధం లేకుండా క్రమబద్ధీకరించాలన్నారు. రెగ్యూలరైజేషన్ చేయుచున్న 24వేల పోస్టుల్లో ఎస్‌పీఎంలను కలపాలన్నారు. వయస్సు మరియు విద్యార్హతలతో సంబంధం లేకుండా పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులను అకారణంగా తొలగించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీఎం కార్మికులు పాల్గొన్నారు.

రంగనాథ వాచస్పతికి నివాళులు

నిజామాబాద్ కల్చరల్: సుప్రసిద్ధకవి, శతాధిక అష్టావధాని డాక్టర్ అవధాని రంగనాథ వాచస్పతికి ఇందూరు భారతి నివాళులు అర్పించింది. స్థానిక ఇందూరు భారతి కార్యాలయంలో ఇందూరు భారతి ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వక్తలు సాహిత్యలోకానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూర్యప్రకాశ్, డాక్టర్ మహేశ్‌బాబు, పంచాశ్రీత్‌రెడ్డి, ఆంగ్ల కవి రాజ్‌కిరణ్, వీపీ చందన్‌రావు, మూఢ నాగభూషణంగుప్త, చింరజీవచార్యులు, తదితరులు పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తిరుమల కళాశాలలో డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

డిచ్‌పల్లి: బర్ధీపూర్ శివారులో గల తిరుమల నర్సింగ్ కళాశాలలో గురువారం మధ్యాహ్నం డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ సీఐ వెంకటరెడ్డి, ఆర్మూర్ సీఐ రఘునాథ్ రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కావద్దని చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపి మంచి విజ్ఞానవంతులు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వాడకంపై సహచర విద్యార్థులకు కూడా వివరించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ పరమేశ్వర్‌రెడ్డి, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ జాయింట్ సెక్రెటరీ విజయానంద్, కళాశాల సెక్రెటరీ డాక్టర్ పద్మావతిరెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

మోపాల్ మండలంలో ముగ్గురే గ్రామ కార్యదర్శులు



ఉమాకాంత్, గ్రామ కార్యదర్శి, మోపాల్

ఆంధ్రజ్యోతి: మోపాల్ మండలంలో ఎంతమంది గ్రామ కార్యదర్శులు ఉండాలి, ప్రస్తుతం ఎంత మంది ఉన్నారు?

కార్యదర్శి: మండలంలో 14 మంది గ్రామ కార్యదర్శులు ఉండవల్సి ఉండగా ప్రస్తుతం ముగ్గురు మాత్రమే పనిచేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: ఒక్కొక్క గ్రామ కార్యదర్శికి ఎన్ని గ్రామ పంచాయతీలు ఉన్నాయి?

కార్యదర్శి: ఒక్కొక్క గ్రామ కార్యదర్శి నాలుగు, ఐదు గ్రామ పంచాయతీలకు విధులు నిర్వహిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: మీరు ప్రస్తుతం ఎన్ని గ్రామ పంచాయతీలకు విధులు నిర్వహిస్తున్నారు?

కార్యదర్శి: తాను మల్లారం, బాడ్సి, చిన్నాపూర్, మంచిప్ప, అమ్రాబాద్, కాల్పోల్ గ్రామ పంచాయతీలకు ఇన్‌చార్జి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాను.

ఆంధ్రజ్యోతి: అన్ని గ్రామాల్లో హరితహారం కింద 40వేల మొక్కలను నాటించారా?

కార్యదర్శి: గ్రామాల్లో 40వేల మొక్కలు నాటడం జరిగింది. ఇంకా కొన్ని గ్రామాల్లో పూర్తి కాలేదు. మరి కొన్ని రోజుల్లో పూర్తి చేస్తాం.

ఆంధ్రజ్యోతి: మీకు ఉన్న గ్రామాల్లో మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి అయ్యాయా? అయితే అందరికి డబ్బులు అందాయా?

కార్యదర్శి: గ్రామానికి మంజూరైన అయిన గ్రామాల్లో వ్యక్తిగత మరుగు దొడ్లను పూర్తి చేశారు. కానీ లబ్ధిదారులకు ఇంకా డబ్బులు అందలేదు. - మోపాల్

జీపీలుగా మారనున్న తండాలు

◆ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి

సిరికొండ: త్వరలోనే 500 జనాభా గల తండాలను ప్రభుత్వం గ్రామ పంచాయతీలుగా మారుస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి వెల్లడించారు. మండలంలోని సిరికొండలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి, న్యావనందిలో రూ.12లక్షలతో నిర్మించనున్న శ్మశాన వాటిక నిర్మాణానికి ఎమ్మెల్సీ భూపతిరెడ్డి గురువారం భూమిపూజ చేశారు. రావుట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని చింతల్ తండాలో గిరిజనులు నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. అంతకు ముందు గిరిజనులు భూపతిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నట్లు టీఆర్ఎస్ ప్రభుత్వం 500లోపు జనాభా గల తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తున్నట్లు ప్రకటించారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం తండాలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గొల్ల ఎర్రన్న, డాక్యా, రాంసింగ్, సర్పంచ్‌లు అన్నం దశరథ్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు సిరికొండ పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దువ్వూరి లింగారెడ్డి,వెల్లెం గంగారాం, కిశోర్, రవీందర్‌రెడ్డి, రమేష్, మహేశ్‌రెడ్డి, గోర్ మంతుల జలందర్, దశరథ్, ముత్తెన్న, న్యావనంది గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, సిరికొండ గ్రామాభివృద్ధి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



శ్మశాన వాటిక నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ

ధర్పల్లి టీఆర్ఎస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ

ధర్పల్లి: ధర్పల్లి టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకట్‌రెడ్డిని నిజామాబాద్ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి గురువారం సాయంత్రం పరామర్శించారు. వెంకట్‌రెడ్డి తండ్రి గంగారాం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్సీ వెంకట్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కార్యకర్తలకు అండగా ఎప్పుడూ పార్టీ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటుందని ఎమ్మెల్సీ చెప్పారు. ఎమ్మెల్సీ వెంట ధర్పల్లి మాజీ సర్పంచ్ మిట్టపల్లి గంగారెడ్డి, బద్దం నడ్పి గంగారెడ్డి, నరేష్, విష్ణురెడ్డి, గంగాధర్, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నోరు తెరిచిన బోరుకు పైకప్పు మూసిన దృశ్యం

నోరు తెరిచిన బోరుకు పైకప్పు మూసివేత

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి బస్టాండ్ పక్కన నోరు తెరిచిన బోరుకు ఆంధ్రజ్యోతి మినీలో ఆగస్టు 1న ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా అనే వార్తకు ఆర్టీసీ అధికారులు వెంటనే గురువారం స్పందించారు. తహసీల్దార్ శేఖర్ నోరు తెరిచిన బోరుకు పైకప్పు బిగించి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఆర్టీసీ అధికారులు బోరుకు పైకప్పును బిగించి ముళ్ల కంచెను వేశారు.

కలెక్టర్‌ను కలిసిన కమాండెంట్

డిచ్‌పల్లి: జిల్లా కలెక్టర్ యోగితారాణాను గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. బెటాలియన్‌లో తాగునీటి ఎద్దడి నివారణకు రెండు బోర్లను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించింది. అనంతరం కమాండెంట్ కలెక్టర్‌కు పూల మొక్కను బహూకరించారు.

జూనియర్ కళాశాలలో బోరు పనులకు భూమి పూజ

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు తాగునీటి సదుపాయాన్ని అందించేందుకు అధికారులు, ప్రజాప్రతి నిధులు గురు వారం నూతన బోరు పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాందాస్ మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కొత్తగా బోరు వేయడానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య, ఎంపీటీసీ రవికిరణ్, టీఆర్ఎస్ నాయకులు కృష్ణ, లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

'స్వయం ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి'

డిచ్‌పల్లి: ఎస్‌బీఐ శిక్షణ సంస్థ ద్వారా నిరుద్యోగులకు ఇస్తున్న స్వయం ఉపాధి శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ ఇన్‌చార్జి ట్రైనర్ రాములు అన్నారు. గురువారం ఆర్ఎస్ఈటీఐ శిక్షణ కేంద్రంలో నెలరోజుల పాటు ఎలక్ట్రీషియన్ శిక్షణ కార్యక్రమాన్ని రాములు ప్రారంభించారు.

'ఓఎంఆర్ షీట్ల గల్లంతు బాధ్యులపై చర్యలు తీసుకోవాలి'

డిచ్‌పల్లి: టీయూలో ఓఎంఆర్ షీట్ల గల్లంతుకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పీహెచ్‌డీ ఓఎంఆర్ షీట్ల అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటివారైనా వీసీ కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు కల్పన, స్వాతి, తదితరులు ఉన్నారు.

కల్యాణ మండపానికి ఐదు లక్షలు మంజూరు చేస్తా



ఎమ్మెల్సీ వీజీ గౌడ్ రాముడుగు రామాలయంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్సీ

సిరికొండ : సిరికొండ మండలం రాముడుగు రామాలయం వద్ద నిర్మించే కల్యాణ మండపానికి ఐదు లక్షలు మంజూరు చేస్తానని ఎమ్మెల్సీ వీ.జీ.గౌడ్ ప్రకటించారు. గురువారం రామాలయంలో ఎమ్మెల్సీ మొక్కలు నాటిన అనంతరం మాట్లాడారు. కళ్యాణ మండపాన్ని నిర్మించడానికి ఆలాయకమిటీ ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు. తన కోటా నుంచి ఐదు లక్షలు మంజూరు చేస్తానని అన్నారు. హరితహారంలో ప్రతి పౌరుడు పాల్గొని మొక్కలు నాటుకోవాలని కోరారు. నాటిన మొక్కలను తమ పిల్లల్లాగా పెంచాలని ఎమ్మెల్సీ సూచించారు. చెట్లు ఉంటేనే క్షేమంగా ఉంటామని ప్రతీఒక్కరు గ్రహించాలని కోరారు. చెట్లు లేక పోవడం వల్ల వర్షాలు కురువడం లేదనేది ప్రతీ మనిషి అర్థం చేసుకుని చెట్లు నాటాలన్నారు. ఆయన వెంట ఎంపీపీ బోయిడి మంజుల ప్రకాష్,ఎంపీటీసీ సభ్యులు సంతోష్, పోషాగౌడ్, సర్పంచ్‌లు బూస దేవరాజ్, పీఏసీఎస్ అధ్యక్షుడు గోపాల్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఫిలిప్, నాయకులు ఎస్సీ లింగం, రాకేష్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలపై విద్యార్థులకు అవగాహన

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) సేయింట్ జోసెఫ్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు నాయకత్వ లక్షణాలపై గ్రామ ఉప సర్పంచ్ ఎడపల్లి సోమనాథ్ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను క్షుణ్ణంగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పాఠశాల అభ్యున్నతి కోసం తనవంతు సహకారాన్ని అందజేస్తానని సోమనాథ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాల కోసం జలాభిషేకాలు

సిరికొండ: దేవతలారా వర్షాలు కురిపించి తమను చల్లగా ఉండాలనీ దీవించాలని కోరుతూ గురువారం రాముడుగు గ్రామంలో దేవుళ్లకు మహిళలు జలాభిషేకాలు చేశారు. ఉదయమే మహిళలందరూ తల సానాలు చేసి బిందెలలో నీళ్లను తీసుకొచ్చి రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం చుట్టు ప్రదక్షణలు చేసి దేవత మూర్తులను జలాలలో అభిషేకాలు చేశారు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న వర్షాలు కురువక వేసిన పంటలు ఎండిపోతున్నాయి కాపాడాలని దేవతలను వేడుకున్నారు. భారీగా వర్షాలు కురిపించి వాగులు, వంకలు పుల్లుగా నీళ్లు ప్రవహించేలా చేయాలని దేవుళ్లను మొక్కుకున్నారు.

తల్లి పాలు చిన్నారులకు అమృతం లాంటివి

◆ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ హరికృష్ణ

డిచ్‌పల్లి: తల్లి పాలు శిశువులకు సంపూర్ణమైన ఆహారాన్ని ఇస్తాయని, తల్లి పాలు పిల్లలకు అమృతం లాంటివని చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ హరికృష్ణ సూచించారు. గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ప్రాజెక్టుస్థాయి వర్క్ షాప్ డిచ్‌పల్లి మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మహాలక్ష్మీ పిల్లల ఆసుపత్రి వైద్య నిపుణులు హరికృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తల్లి పాలలో మేలైన నాణ్యమైన ప్రొటీన్‌లు ఉంటాయని అందుకు అవసరమయ్యే విటమిన్‌లు లభిస్తాయన్నారు. తల్లిపాలలో ఉండే లాక్టోజ్ వల్ల కాల్షియం నిలువలు పెరుగుతాయని రక్తహీనత నుంచి కాపాడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఝాన్సీ, ఎంపీపీ దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, జడ్పీటీసీ కూరపాటి అరుణ, నడిపల్లి సర్పంచ్ అంజయ్య, ఎంపీటీసీ సాయన్న, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలే పిల్లలకు శ్రేష్ఠం: జడ్పీటీసీ శోభ

మోపాల్: పుట్టిన పిల్లలకు తల్లి పాలు తాగించడం వల్ల వారు ఆరోగ్యంగా ఉంటారని మండల జడ్పీటీసీ సభ్యురాలు పుప్పాల శోభ తల్లిదండ్రులకు సూచించారు. గురువారం తల్లిపాల వారోత్సవాల భాగంగా మండలంలోని బోర్గాం(బి) మండల కేంద్రంలో తల్లి వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు ముర్రు పాలు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవ్‌కుమార్, గ్రామ సర్పంచ్ చిలుక సాయిలు, ఉపసర్పంచ్ గంగారెడ్డి, డీహెచ్ఈ వెంకటేశ్వర్లు, అంగన్‌వాడి సూపర్‌వైజర్, టీచర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిన్నపిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ హరికృష్ణ

'దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి'

మోపాల్: దంతాలను శుభ్రంగా ఉంచినప్పుడే ఆరోగ్య వంతంగా ఉంటారని లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సహారా ప్రతినిధులు గ్రామస్తులకు, విద్యార్థులకు సూచించారు. గురువారం మండలంలోని కులాస్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సహారా ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్లు గ్రామస్తులు, విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు.

కళాశాలలో రికార్డుల తనిఖీ

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం సాయంత్రం ఆర్‌ఐవో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. గ్రామాలు తిరిగి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల సంఖ్యను మరింత పెంపుచేసే విధంగా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాందాస్, అధ్యాపకులు శంకర్ ప్రసాద్, కల్పన, కిరణ్, నరసింహారెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

హలో..హలో.. నవీపేట అధికారుల ఫోన్ నెంబర్లు

ఆర్డీవో, బోధన్	9491036893	ఏవో	8886613126	ఏపీవో	8790009930
డీఎస్పీ, బోధన్	9440795406	పశువైద్యాధికారి	9490650781	హౌసింగ్ ఏఈ	7799722978
ఎంపీడీవో	9989050839	విద్యుత్ ఏఈ	9440811624		
తహసీల్దార్	9491036914	ఎంఈవో	9493302300	ఇరిగేషన్ ఏఈ	9848563766

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

బోధన్ రూరల్: పట్టణంలోని రాకాసిపేట ప్రాంతంలో 14వ ఆర్థిక సంఘం నిధులు 4లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను బోధన్ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామినాయక్, డీఈ శివానందం, కౌన్సిలర్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలను పరిష్కరించాలి'

బోధన్ టౌన్: బోధన్ డిపోలోని కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు డిపో ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. అధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఆర్వీ.సతీష్, ఎన్.యాదు, గోపాల్, బేబీరాణి, మారుతి, సవిత తదితరులు పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్తుడికి లయన్స్ చేయూత

బోధన్ టౌన్: పట్టణంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన మెదడు వ్యాధి బాధితుడికి లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి ప్రతినిధులు చేయూతనందించారు. కాలనీకి చెందిన కే.పూర్ణచంద్రరావు మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతుండటంతో తమ వంతు సహకారంగా ప్రతినిధులు ఐదువేల రూపాయలను అందించారు. లయన్స్ ప్రతినిధులు రమణారెడ్డి, కేవీ.సత్యం, శ్రీనివాసరాజు, ముత్తయ్య, ప్రకాష్, ఐఆర్.చక్రవర్తి పాల్గొన్నారు.

9న ఏబీవీపీ చలో కలెక్టరేట్

బోధన్ టౌన్: విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతుందని ఆరోపిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఈ నెల 9న చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాకేష్ తెలిపారు.

ఎడపల్లిలో క్రీడా మైదానం జాడేదీ?

ఎడపల్లి: గతంలో అలీసాగర్ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి మండలాన్ని సందర్శించిన అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మండలంలో క్రీడా మైదానం ఏర్పాటుచేయాలని నిర్ణయించి ఏళ్ల గడుస్తున్నా, నేటికీ దాని జాడ కనిపించడం లేదు. దీంతో మండలంలోని వివిధ గ్రామాల్లో లేఅవుట్ ప్లాట్లు, ప్రభుత్వ ఖాళీస్థలాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో అసౌకర్యాల నడుమ విద్యార్థులు, యువకులు క్రీడలను కొనసాగిస్తున్నారు. మండలంలో క్రీడామైదానాన్ని ఏర్పాటుచేయాలని ప్రజాప్రతినిధులు పలుమార్లు ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోతుంది. జిల్లా కేంద్రం, బోధన్ డివిజన్ కేంద్రానికి మధ్యలో ఉన్న ఎడపల్లి మండలంలో క్రీడామైదానం ఏర్పాటు అవశ్యకత ఎంతైనావుంది. ఇందుకోసం పలుమార్లు అధికారులు ఐదెకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని పరిశీలించినా



ఎడపల్లి పాఠశాల ఆవరణలో వాలీబాల్ ఆడుతున్న యువకులు

ఫలితం లేకుండా పోయింది. దీంతో విద్యార్థులు సైతం సెలవు దినాల్లో ఎలాంటి మౌలిక వసతులు లేని ఖాళీ మైదానాల్లో క్రీడలను ఆడుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. విద్యార్థులు, యువకుల మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని ఓవైపు చెబుతున్నా, సంబంధిత ఏర్పాట్లలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండలానికో క్రీడా మైదానం ఏర్పాటు చేసి విద్యార్థులు, యువతకు క్రీడా వసతుల కల్పనకు కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

నేటితో ముగియనున్న దూరవిద్య డిగ్రీ ప్రవేశాల గడువు

బోధన్ టౌన్: డాక్టర్ బీఆర్.అంబేద్కర్ దూరవిద్య డిగ్రీ ప్రవేశాలకు శుక్రవారంతో గడువు ముగియనున్నట్లు అధ్యయన కేంద్రం ప్రాంతీయ కోఆర్డినేటర్ లింగన్న తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు దూరవిద్య డిగ్రీ ప్రవేశాలకు అర్హులన్నారు. 200 రూపాయల అపరాధ రుసుంతో అక్టోబరు 5వ తేదీ వరకు ప్రవేశాలను పొందే అవకాశముందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

.. మున్నూరు కాపు సమావేశం

బోధన్: పట్టణంలోని మహలక్ష్మీ మందిర ప్రాంగణంలో శుక్రవారం ఉదయం పదకొండు గంటలకు మున్నూరుకాపు కులస్తుల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు పట్టణ అధ్యక్షుడు బీర్కూర్ బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారన్నారు. పట్టణ మున్నూరుకాపు కులస్తులు సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

'తల్లిపాలే బిడ్డలకు శ్రేయస్కరం'

కోటగిరి: తల్లిపాలే బిడ్డలకు ఎంతో శ్రేయస్కరమని ఎంపీపీ సులోచన పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు, మార్పు, రుబెల్లా, తట్టు టీకాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రుపాలను తాగించాలని, తద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. రుబెల్లా వ్యాక్సిన్‌ను ప్రతి చిన్నారికీ వేయించేలా వైద్య సిబ్బంది కృషిచేయాలన్నారు. వైద్యాధికారి శ్వేత, దయానంద్, వెంకటలక్ష్మి, ఇందిర, రవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని అభంగపట్నం పంచాయతీ పరిధి స్టేషన్ ఏరియాతండాలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించాలని, ఈ ముర్రుపాలలో విటమిన్ ఏ ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం భూమేష్‌గౌడ్, సీసీ ప్రవీణ, అంగన్‌వాడీ టీచర్ శారద, ఆశా కార్యకర్త పద్మ తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరు పరిశోధనా కేంద్ర అధిపతిగా శ్రీనివాస్

రుద్రూరు: మండల కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ వరి, చెరకు కేంద్ర పరిశోధనా కేంద్రం అధిపతిగా గురువారం డాక్టర్ శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. రెండు సంవత్సరాలు విధులు నిర్వహించిన డాక్టర్ జోసెఫ్ నాగర్కర్నూలు జిల్లా పాలెంకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులకు పంటల పట్ల ఏమైనా సూచనలు, సలహాలు కావాలంటే తమ వద్దకు వస్తే తెలియజేస్తామన్నారు.

'రాస్తారోకోను విజయవంతం చేయాలి'

ఎడపల్లి: సింగూరు జలాలు విడుదల చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో శుక్రవారం నిర్వహించనున్న రాస్తారోకోను విజయవంతం చేయాలని ఎంపీపీ రజిత, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ పిలుపునిచ్చారు. స్థానికంగా గురువారం విలేకరులతో మాట్లాడుతూ, రాస్తారోకోకు మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరుకావాలని కోరినట్టు చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బిళ్ల రామ్మోహన్, ఎల్లయ్యయాదవ్, ఇస్మాయిల్, ఆసిఫ్, వైఎస్ ఎంపీపీ వరదగౌడ్, మాసపురం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ భూముల కబ్జాలను గుర్తించాలి'

కోటగిరి: మండలంలో ప్రభుత్వ భూముల్లో కబ్జాలను గుర్తించాలని బోధన్ సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. మండలంలోని సుద్దులం, రాంపూర్ గ్రామాల్లో అసైన్డ్‌భూములను గురువారం ఆమె పరిశీలించారు. మండలంలో తొమ్మిదిమంది అసైన్డ్ భూముల్లో కబ్జాలున్నట్లు తహసీల్దార్ విఠల్ వివరించారు. అసైన్డ్ భూములకు పట్టాలిచ్చేందుకు త్వరలో అసైన్డ్ కమిటీ సమావేశం కానుందన్నారు. తహసీల్దార్ విఠల్, ఆర్ఐ కృష్ణదత్తు, సర్వేయర్ తిర్మలేష్ ఉన్నారు.

వర్ని: మండలంలో బోధన్ సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్ అసైన్డ్‌భూములను పరిశీలించారు. తిమ్మాపూర్ శివారులో ఒక ఎకరా 20 గుంటలు, వర్ని శివారులో ఒక ఎకరా అసైన్డ్ భూములను ఆమె పరిశీలించారు. ఏళ్ల తరబడి కబ్జాలోనున్న అసైన్డ్ భూములకు పట్టా కల్పించాలని కోరుతూ స్థానికులు సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆమె ఆ భూములను పరిశీలించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ గంగాధర్, ఉప తహసీల్దార్ ముజీబ్ ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

అలీసాగర్‌ను సందర్శించిన మున్సిపల్ ఈఈ


ఎడపల్లి: మండలంలోని అలీసాగర్ రిజర్వాయర్ పంపుహౌస్‌ను నిజామాబాద్ పట్టణ మున్సిపల్ ఈఈ నూర్‌అహ్మద్ సందర్శించారు. రిజర్వాయర్‌లో నీటి పరిమాణ స్థాయి, ఎన్ని పంపులు పనిచేస్తున్నాయి? వాటి స్థితిగతులు, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట మున్సిపల్ సిబ్బంది ఇనాయత్ తదితరులున్నారు.

స్లాటర్ హౌస్ స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

బోధన్ రూరల్: పట్టణంలోని స్లాటర్‌హౌస్ స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లమయ్య పరిశీలించారు. మేకల వధశాల నిర్మాణానికి ప్రభుత్వం 25లక్షల రూపాయలు మంజూరుచేసిందన్నారు. వీటి నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలో స్లాటర్ హౌస్ నిర్మాణ పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామినాయక్, డీఈ శివానందం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

లెన్స్‌స్టోరీ

సీసీ రోడ్డుపై గుంతను పూడ్చరూ..



సీసీ రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంత

బోధన్ పట్టణంలోని పండ్ల దుకాణ సముదాయాల వెనుక భాగంలోనున్న సీసీ రోడ్డుపై గుంత ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు మధ్యలోనే గుంత ఏర్పడటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రాత్రివేళ గుంత కనిపించక వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

- బోధన్ టౌన్

'సింగూరు జలాలు విడుదల చేయకుంటే టీఆర్‌ఎస్‌కు గుణపాఠం'

బోధన్: సింగూరు జలాలు విడుదల చేయకుంటే టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సివస్తుందని బోధన్ కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ ఆవరణలో ఎంపీపీ గంగాశంకర్, మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, డీసీసీ ఉపాధ్యక్షుడు గణపతిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పాషామొయినోద్దీన్, డీసీసీ ప్రధాన కార్యదర్శి అల్లె రమేష్ గురువారం విలేకరులతో మాట్లాడుతూ, శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సింగూరు జలాల కోసం రాస్తారోకో చేపడతామన్నారు. సింగూరు ప్రాజెక్టు నిజామాబాద్ జిల్లావాసుల హక్కని, ప్రాజెక్టు జలాలను తక్షణమే విడుదల చేయాలన్నారు. బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలోని పంటలు పూర్తిస్థాయిలో ఎండిపోయే ప్రమాద



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మున్నందున తక్షణమే నీటిని విడుదల చేయాలన్నారు. రాస్తారోకో కార్యక్రమానికి రైతులు, టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు.

కోటగిరి: పంటలు ఎండుతున్నా ప్రభుత్వానికి కనికరం లేదా? అంటూ బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కాసుల బాల్‌రాజ్ ప్రశ్నించారు. మండలంలోని జల్లాపల్లిలో ఎండుతున్న వరి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిజాంసాగర్ ఆయకట్టు కింద సాగు చేసిన వరి పంటలు ఎండుముఖం పడుతున్నాయన్నారు. సాగునీటి విషయంలో తాము ఆందోళనలు చేపడుతుంటే రాజకీయ లబ్దికోసమంటూ టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సింగూరు జలాలను విడుదల చేసి, ఎండుతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సలీమొద్దీన్, జిల్లా నాయకుడు బర్ల సాయిలు, ఎంపీటీసీలు తరుణ్, నాగరాజుగౌడ్, నాయకులు డాక్టర్ పీరయ్య, అబ్దుల్లా పాల్గొన్నారు.

నిజాంషుగర్స్ కోసం 8న మహాధర్నా

బోధన్: ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే నిజాంషుగర్స్‌ను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8వ తేదీన నిజాంషుగర్స్ రక్షణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు నిజాంషుగర్స్ రక్షణ కమిటీ కన్వీనర్ రాఘవులు తెలిపారు. స్థానికంగా గురువారం విలేకరులతో మాట్లాడుతూ, అక్రమ లేఆఫ్‌ను ఎత్తివేసి, కార్మికులకు రావాల్సిన ఏడాదిన్నర వేతనాలను అందజేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకుంటామన్న సీఎం కేసీఆర్, ఎంపీ కవిత, మంత్రులు మూడేళ్లు గడుస్తున్నా పట్టించుకోవడంలేదన్నారు. నాయకులు బీ.మల్లేష్, హన్మంత్‌రావు, గంగాధరప్ప, వరదయ్య, శంకర్‌గౌడ్, ఏశాల గంగాధర్, ఇస్మాయిల్‌పటేల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతు బజార్ — కూరగాయల ధరలు (హోల్‌సేల్)

టమాట	రూ. 30	మునిగెకాయ	రూ. 30	పుదీన	రూ. 25
బెండకాయ	రూ. 20	వంకాయ	రూ. 40	గాజరుగడ్డ	రూ. 30
బీరకాయ	రూ. 13	పాలకూర	రూ. 08	పచ్చిమిర్చి	రూ. 30
దొండకాయ	రూ. 13	మెంతికూర	రూ. 25	నిమ్మకాయ	రూ. 01
కాకరకాయ	రూ. 20	కొత్తిమీర	రూ. 20	గోబిగడ్డ	రూ. 06

సంతోషినగర్ కాలనీలో అన్నీ సమస్యలే!

◆ వెలగని విద్యుత్ దీపాలు ◆ దశాబ్దాలు గడుస్తున్నా మట్టి రోడ్లే దిక్కు ◆ నిధులు రాక మరుగున పడుతున్న కాలనీ

జర దేఖో..



కాలనీలోని మట్టిరోడ్డు



అస్తవ్యస్తంగా ఉన్న మురుగు కాలువ



రోడ్డుపక్కనే చెత్తా చెదారం

సుభాష్‌నగర్: నగరంలోని సంతోషినగర్ సమస్యలు తిష్ఠ వేశాయి.. కనీస సౌకర్యాలు లేక కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎక్కడంటే అక్కడ చెత్త వేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్లు సైతం గుంతలు కావడంతో వాహనదారులను భయాందోళనకు గురిచేస్తున్నారు. రోడ్ల పైనే మురికి నీరు ప్రవహించడంతో పాదచారులు నడవాలంటే ఇబ్బందిగా మారింది. కాలనీ ఏర్పడి 35 ఏళ్లు గడుస్తున్నా మట్టి రోడ్లే దర్శన మిస్తున్నాయి. దీనికితోడు విద్యుత్ దీపాలు లేకపోవడంతో మహిళలు రాత్రి వేళలో ఒంటరిగా బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. వర్షాకాలం కావడంతో చిన్నపాటి వర్షాలకే రోడ్లు గుంతలమయమవుతున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో ఉన్న పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి విష కీటకాలు పెరిగిపోతున్నాయి. కాలనీ ఏర్పడి చాలా ఏళ్లు గడుస్తున్నా కనీసం రోడ్లు సరిచేయలేదు. చెత్త తీసుకుపోయే వారు వారం రోజులకు రాకపోవడంలో దుర్గంధం వెదజల్లుతుంది. సెప్టిక్ ట్యాంకులు లేక పోవడంతో ఇంటి ముందు మోరిలోనే నేరుగా వెళ్లడంతో కాలనీలో దుర్వాసన వెద జల్లుతుంది. మురికి కాలువలు ఏర్పడిన చెత్తను ఎప్పటికప్పుడు తీయకపోవడంతో మురికి పేరుకుపోతున్నాయి. మున్సిపల్ అధికారులు అప్పుడప్పుడు వచ్చిన డబ్బులు ఇస్తేనే ఇంటి ముందర మురికి కాలువలను శుభ్రం చేస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడక్కడ విద్యుత్ దీపాలు లేక రాత్రి కాలనీలో చీకటిమయంగా మారుతుంది. నగర శివారు కాలనీ కావడంతో అధికారులు తమ కాలనీ సమస్యలను పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దశాబ్దాలు గడుస్తున్నా సమస్యలు తీరడం లేదు..



కాలనీ ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నా సమస్యలు మాత్రం తీర్చడం లేదు. ప్రజా ప్రతి నిధులు, అధికారులు మారుతున్నా సమస్యలు మాత్రం అలాగే ఉంటున్నాయి. మట్టి రోడ్లు ఉండటంతో చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతున్నాయి. గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కాలనీలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి.

- సుమన్, కాలనీవాసి

నిధుల మంజూరులో జాప్యం..



కాలనీలో సమస్యలు అలాగే ఉన్నాయి. ప్రతిపక్ష సభ్యుని కావడంతో నిధుల మంజూరులో జాప్యం చేస్తున్నారు. 35 ఏళ్ల నుంచి మట్టి రోడ్లే దర్శనమిస్తున్నాయి. కాలనీలో విద్యుత్ దీపాలు కూడా లేవు. ఈ సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తా.

- రఘువీర్, 23వ డివిజన్ కార్పొరేటర్

తెలంగాణ ఉద్యమ సమితి కళా బృందాల కమిటీ ఇన్‌చార్జిల నియామకం

ఇందూరు: తెలంగాణ ఉద్యమ సమితి కళా బృందం ఉమ్మడి జిల్లాల నియోజకవర్గం ఇన్‌చార్జిల నియామకం గురువారం స్థానిక చత్రపతి హనుమాన్ మందిరంలో చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కరిపె రాజు, ప్రధాన కార్యదర్శి ఈర్ల శేఖర్‌లు వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జిలను ప్రకటించారు. నిజామాబాద్ జిల్లా కళా బృందం అధ్యక్షుడిగా గుండ్ల (డప్పు) సంతోష్, జిల్లా మహిళా విభాగం కళా బృందం అధ్యక్షురాలిగా కడవత్ సంధ్య, డిచ్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా రమేశ్, ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా శ్రీధర్, బాన్సువాడ నియోజకవర్గ అధ్యక్షుడిగా పడకంటి గోపాల్, కామారెడ్డి నియోజకవర్గ అధ్యక్షుడిగా సుంకరి డప్పు స్వామి, నిజామాబాద్ నియోజకవర్గ కళా బృందం అధ్యక్షురాలుగా జక్కరాణి, తదితరులను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక సారధిలో చోటు కల్పించాలని కోరారు. ఉద్యమ కారుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి ప్రత్యేక శాఖను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహ్మద్ జావిద్, శివ ఠాకూర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

జాగృతి వైద్య విభాగం అధ్యక్షురాలిగా డాక్టర్ కవితారెడ్డి



నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

ఇందూరు: తెలంగాణ జాగృతి వైద్య విభాగం జిల్లా అధ్యక్షురాలిగా డాక్టర్ కవితారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ ప్రీతి ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు జాగృతి జిల్లా కార్యాలయంలో గురువారం డాక్టర్ కవితారెడ్డికి రాష్ట్ర నాయకులు ప్రీతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నరాల సుధాకర్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు విజయ్, జిల్లా అధ్యక్షుడు అవంతిరావు, యువజన విభాగం అధ్యక్షుడు రెహాన్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు జైపాల్, నగర అధ్యక్షుడు కొలవి అనిల్‌కుమార్, జిల్లా కో-కన్వీనర్ కుల్దీప్‌కుమార్ తదితరులు ఉన్నారు.

'చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి'



చలో ఢిల్లీ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్: బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో ఈ నెల 5న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకులు కోరారు. గురువారం సంఘ కార్యాలయంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకులు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం 52 శాతం చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. రాజ్యాంగ బద్దంగా బీసీ కమిషన్‌కు చట్టబద్దత కల్పించాలన్నారు. అనేక బీసీ కులాలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నాయని వాటికి నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఎంతో మంది నిరుద్యోగ యువకులు ఉన్నారని వారికి బీసీ సంక్షేమ శాఖ ద్వారా నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బాల్‌కిషన్, రమేష్, తాటికొండ శ్రీను, గిరిధర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

'శాస్త్రవేత్త భార్గవ ప్రజల్లో శాస్త్రీయ విధానాన్ని తీసుకెళ్లారు'

ఇందూరు: ప్రఖ్యాత శాస్త్రవేత్త పుష్యమిత్ర భార్గవ ప్రజల్లో శాస్త్రీయ విధానాన్ని తీసుకెళ్లారని ఆయన లేనిలోటు సమాజానికి తీరనిదని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కోయేడి నరసింహులు అన్నారు. గురువారం పీఎం భార్గవ మృతి పట్ల జేవీవీ ఆధ్వర్యంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భార్గవ జీవితాంతం విజ్ఞాన్న శాస్త్రాన్ని, హేతువాద దృక్పథాన్ని ప్రచారం చేస్తూ మూఢ నమ్మకాలు లేవనే విషయాన్ని ప్రజల్లో చాటి చెప్పారు. అద్భుతాలు ఏవీ లేవని దయ్యాలు, మంత్రాలు లేవని సశాస్త్రీయంగా నిరూపించిన గొప్ప ప్రజా శాస్త్రవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంమోహన్‌రావు, విజయానంద్‌రావు, ప్రసాద్‌రావు, రామారావ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు కిసాన్ పంచాయత్ మహా సమ్మేళనం

పెద్దబజార్: బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కిసాన్ పంచాయత్ మహా సమ్మేళన్ కార్యక్రమం నిర్వహించనున్నామని బీజేపీ జిల్లా అధ్య క్షుడు పల్లె గంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఉదయం 9 గంటలకు జరిగే కార్యక్రమానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు విచ్చేస్తారని తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

6న ఆర్యవైశ్య పునర్వివాహ వధూవరుల పరిచయ వేదిక

ఇందూరు: సుమంగళి ఆర్యవైశ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 6న ఆర్యవైశ్య పునర్వివాహ వధూవరుల పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు పార్శి ఆత్మారామ్‌గుప్త ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని కోటగల్లిలో గల ఆత్మ ఇన్‌స్టిట్యూట్‌లో జరుగు పరిచయ వేదికకు రెండో పెళ్లి సంబంధాల కోసం తమ పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. పునర్వివాహ వధూవరుల సౌకర్యార్థం ప్రతీ నెల పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భక్తి శ్రద్ధలతో ఏకాదశి పూజలు

నిజామాబాద్ కల్చరల్: శ్రావణమాసపు ఏకాదశిని పురస్కరించుకొని నగరంలోని పలు ఆలయాల్లో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సకల మంగళాలను అందించే శ్రావణమాసపు ఏకాదశి కావడంతో గురువారం భక్తులు ఉదయాన్నే ఆలయానికి వెళ్ళి పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయాల్లో సామూహిక ఏకాదశి పూజలతో పాటు భజనలు, భక్తి గీతా లాపనలు చేశారు. పలు ఆలయాల్లో భక్తులు సామూహిక విష్ణు సహ్రనామ పారాయనం, భగవద్గీత పారాయణం చేశారు. గాయత్రీనగర్‌లోని గాయత్రి దేవాలయం, నామ్‌దేవ్‌వాడ విఠలేశ్వర ఆలయం, ఆర్యనగర్ వెంకటేశ్వర ఆలయం, తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.